RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 69   బుధవారం, జూన్ 25, 2025,   పేజీలు - 8   వెల : 3/-




# మేడ్ఇన్ ఇండియా ఆయుధాలతో

## శత్రువును 22 నిమిషాల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టాం : ప్రధాని మోదీ



**ఢిల్లీ** ఆపరేషన్ సిందూర్' పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ కఠినమైన విధానాన్ని ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టం చేసిందన్నారు. ఉగ్రవాదంపై భారత్ దృఢవైఖరిని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని వ్యాఖ్యానించారు. భారత్‌పై ఉగ్ర దాడులను సహించేది లేదన్నారు. ముష్కరులు ఎక్కడ నక్కినా అంతం చేస్తామని మోదీ తీవ్రంగా హెచ్చరించారు. జాతి ప్రయోజనాల దృష్ట్యా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మాటాడుతూ.. 'భారత్‌పై ఉగ్రదాడులను సహించేది లేదు. మన దేశంపై దాడులకు పాల్పడిన ముష్కరులు ఎక్కడ నక్కినా విడిచిపెట్టం. పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణలో భారత దేశంలో తయారైన ఆయుధాలు తమ ప్రభావాన్ని చూపించాయి. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించాం. సైనిక అవసరాల కోసం విదేశాలపై మనం ఇప్పుడు తక్కువగా ఆధారపడుతున్నాం. ఆపరేషన్ సిందూర్‌లో దీని ప్రభావం కనిపించింది. దేశీయంగా తయారైన ఆయు ధాలతో 22 నిమిషాల్లోనే పాకిస్థాన్‌ను మన సైన్యం మో కాళ్లపై కూర్చోబెట్టింది. భారతీయుల రక్తాన్ని పారించిన ఉగ్రవాదుల స్థావరాలు ఎక్కడా సురక్షితం కాదని నిరూపించాం' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే ఫోన్ ట్యాపింగ్.. బీఆర్ఎస్‌పై

# ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను ఇవాళ(మంగళవారం) సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో పాటు అంతకుముందు, తర్వాత కూడా ఫోన్ ట్యాపింగ్‌కి గురైనట్లు సిట్ గుర్తించింది. అలాగే.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిట్ అధికారులకి ఫిర్యాదు చేశారు. 2020 నుంచి 2024 వరకు తన ఫోన్ సంభాషణలను రహస్యంగా తెలుసుకున్నారని ఫిర్యాదులో మాధవరం కృష్ణారావు తెలిపారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేసినట్లు సిట్‌కి తెలంగాణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెజండ్ల కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను సిట్ అధికారులకి కిషోర్ బాబు ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన నడుస్తోందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అధికారులందరూ కేసీఆర్‌కు తొత్తులుగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రభాకర్‌రావు నిబంధనలు అతిక్రమించి కేసీఆర్ కోసం పనిచేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హక్కును ఆటంకం కలిగించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. సంఘవిద్రోహ శక్తులు కాకుండా నాయకులు ఫోన్లు ట్యాపింగ్ చేయడం దారుణమని చెప్పారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేసినట్లు సిట్‌కి తెలంగాణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెజండ్ల కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను సిట్ అధికారులకి కిషోర్ బాబు ఇచ్చారు. ఫోన్ అన్నారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు ట్యాపింగ్ చేయడం దారుణమని ఫైర్ అయ్యారు. హుజూరాబాద్ ఎన్నికల్లో తన ఫోన్ ట్యాపింగ్‌కి గురైందని ఆరోపించారు. తాను ఎవరితో మాట్లాడినా కాల్ విని అందరినీ బెదిరించేవారని చెప్పుకొచ్చారు. తమ నాయకులకు సంబంధించిన అన్ని సంభాషణలు కూడా వినేవారని అన్నారు. మునుగోడు బై ఎలక్షన్‌లో ఎక్కడ ఉంటున్నాం.. ఎవరితో మాట్లాడు తున్నాం, మా పార్టీ ప్రణాళికలను కూడా పూర్తిగా వినేవారని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో గెలిచే దమ్ములేకే ఫోన్ ట్యాపింగ్ చేశారని ధ్వజ మెత్తారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలో విచారణ కమిటీ వేశారు కానీ దర్యాప్తు వేగంగా జరగడంలేదనిఎంపీఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలు

# కీలక సమావేశాలు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో మంగళవారం గాంధీ భవన్‌లో పలు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు క్రమశిక్షణ కమిటీ మీటింగ్ ) జరగనుంది. ఈ భేటీకి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ , మల్లు రవి తదితరులు హాజరవుతున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ ఎపిసోడ్‌పై చర్చ జరగనున్నట్లు తెలియవచ్చింది. పొలిటికల్ అఫైర్స్ కమిటీమంగళవారం ఉదయం 11 గంటలకు పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరుగుతుంది. దీనికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. మధ్యాహ్నం పీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశం, తర్వాత టీపీసీసీ నూతన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల భేటీ జరుగుతుంది. ఈ సందరంగా కొత్తగా నియమితులైన నేతలకు నియామక పత్రాలు అందజేస్తారు. కాగా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశ ఎజెండాను గాంధీ భవన్ సిబ్బంది సిద్ధం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ సంస్థాగత నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలపై చర్చలు జరగనున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతే అజెండాగా స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతే అజెండాగా మంగళవారం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఇరు కమిటీల సభ్యులూ పాల్గొననున్నారు. ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో మహేశ్‌కుమార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి సాంకేతికంగా ఇబ్బందులు ఏర్పడితే.. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇచ్చే అంశంపైనా చర్చించి విధానపర నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే వివిధ పత్రికల్లో మహేశ్ గౌడ్ రాసిన వ్యాసాల సంకలనం.. 'విధ్వంసం నుంచి వికాసం వైపు' పుస్తక ఆవిష్కరణ కూడా జరగనుంది. కొండా మురళి వివాదంపై విచారణకు కమిటీ! ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలపై ఆ పార్టీ నేత కొండా మురళి చేసిన వ్యాఖ్యలతో రేగిన వివాదంపై విచారణకు కమిటీని ఏర్పాటు చేసే యోచనలో టీపీసీసీ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి సంబంధించి ఇటు కొండా దంపతులపై పార్టీకి చెంది న ఐదుగురు ఎమ్మెల్యేలు.. సదరు నాయకులపైగాంధీభవన్‌లో అటు కొండా అనుచరులు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం గాంధీభవన్‌లో టీపీసీసీ క్రమశిక్షణా చర్యల అమలు కమిటీ సమావేశమవుతోంది. ఈ భేటీలో కమిటీ చైర్మన్ మల్లు రవి, సభ్యులతో పాటుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ పాల్గొంటారు. సమావేశం తర్వాత కొండా మురళి వివాదంపై విచారణ కమిటీ ఏర్పాటుపై స్పష్టత రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఓయూ పరిధిలో వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల




**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎం ఫార్మసీ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం ఫార్మసీ (పీసీఐ) (ఆల్ స్పెషలైజేషన్స్) నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు.

## పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పద. నేతలకు

# సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్:** ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. పని చేయకపోతే డిమోషన్..అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు.

# ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన కేబినెట్ భేటీ ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. .

## మహారాష్ట్ర ఎన్నికల ఆరోపణలపై ఈసీ నుంచి

# రాహుల్‌కు పిలుపు






**న్యూఢిల్లీ:** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్ని కల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారం నాడు తెలిపాయి. మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధి కారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమా నాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్ని కల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ ప్రక్రియను రికార్డు చేయి స్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజక వర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెరిఫైడ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## ఒప్పందాన్ని ఉల్లంఘించ వదు

# ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, జూన్ 24:** ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వీటిని దయ చేసి ఉల్లంఘించవద్దని ఆయా దేశాలకు ఆయన సూచించారు. మంగళవారం ట్రూత్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లోని పలు భూభాగాలపై ఇరాన్ దాడులు చేసింది. కొన్ని గంటల తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య గత 12 రోజులుగా జరుగుతున్న ఈ యుద్ధం నేటితో ముగిసిందన్నారు. ఇరాన్ అన్ని కార్యకలాపాలను తొలుత నిలిపివేసిందని.. మరో 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ సైతం ఆ బాటను అనుసరిస్తుందని చెప్పారు. ఇజ్రాయెల్ ఆక్రమించిన ప్రదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు నిర్వహించింది. అనంతరం ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ దాడుల్లో ఏడుగురు మరణించారని వివరించింది. ఇక క్షిపణి దాడులు ముగియడంతో.. ప్రజలు ఆశ్రయం పొందుతున్న ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ వైదొలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం గత కొద్దిరోజులుగా కొనసాగుతోంది. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా నిలిచింది. ఆ క్రమంలో ఇరాన్‌లోని పలు కీలక స్థావరాలపై దాడి చేసింది. అనంతరం ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌లోని పలు కీలక ప్రాంతాలపై దాడి చేసింది. అయితే అణుస్థావరాలపై దాడి నేపథ్యంలో ఇరాన్ సుప్రీం కమాండర్ ఖమేని ఘాటుగా స్పందించారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని స్పష్టం చేసింది. కానీ అమెరికాపై ఖమేని ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇక ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ మాత్రం అమెరిక తోపాటు ఇజ్రాయెల్‌పై మండిపడిన విషయం విదితమే. ఇరాన్‌కు చెందిన ఈ ఇద్దరు ఇలా వ్యాఖ్యలు చేసిన కొన్ని గంటలకే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ పై విధంగా స్పందించారు.

# జగన్‌పై కేసు

## వైసీపీ నేతలకు నోటీసులు



**గుంటూరు, జూన్ 24:** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు అయ్యింది. జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కీలక నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గత ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం యార్డ్‌కు వెళ్లారు జగన్. కానీ అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా సృష్టించారు. దీంతో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్యాన్ పార్టీ నేతలకు 41 ఏ నోటీసులు అందజేస్తున్నారు .మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు, కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేతలు పేర్నినాని, కొడాలి నాని, తలశిల రఘురాంతో పాటు జగన్‌పై గతంలోనే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లోనే కేసు నమోదు అయ్యింది. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత అందుబాటులో ఉన్న నేతలకు నోటీసులు జారీ చేశారు. పిలిచినప్పుడు నల్లపాడు స్టేషన్‌కు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా.. మిర్చి రైతులను పరామర్శించేందుకు గత ఫిబ్రవరి 19న గుంటూరులోని మిర్చియార్డుకు వచ్చారు వైఎస్ జగన్. ఆ సమయంలో గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని పెద్ద సంఖ్యలో ర్యాలీలు, పరామర్శకు అనుమతి లేదని పోలీసులు ముందుగానే చెప్పారు. అయినప్పటికీ... జగన్, వైసీపీ నేతలతో కలిసి భారీగా మిర్చియార్డుకు వచ్చి నానా హంగామా సృష్టించారు. మిర్చి బస్తాలను ధ్వంసం చేశారు. అంతేకాకుండా కొన్ని మిర్చి బస్తాలను అపహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 19న తొమ్మిది మందిపై కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు.. వారికి నోటీసులు పంపిస్తున్నారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు రావాలని, తమకు చెప్పకుండా ఊరు వదిలి, దేశం వదిలి పోవొద్దని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. వైసీపీ నేతలకు నోటీసులు ఇస్తున్న పోలీసులు జగన్‌కు నోటీసులు ఇస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది.

## మూడు రోజుల పాటు

# నగరంలో వర్షాలు



**హైదరాబాద్ సిటీ:** నగరంలో వాతావరణం చల్లబడింది. సోమవారం పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. మరో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలిపారు. కాగా, సోమవారం రాజేంద్రనగర్, మల్కాజిగిరి ముషీరాబాద్, ఉప్పల్, షేక్‌పేట, అల్వాల్, మారేడ్‌పల్లి, శేరిలింగంపల్లి బాలానగర్ ప్రాంతాల్లో తేలికపాటు జల్లులు కురిశాయి. ఇదిలాఉండగా మంగళ, గురువారం రెండు రోజుల పాటు హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి రంగారెడ్డి జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల గాలులు ఉత్తర దిశగా గంటకు 6–10 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని అధికారులు తెలిపారు

## ఘనంగా ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు**



**కూకట్ పల్లి, జూన్ 24 (వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు మంగళవారం వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు కోటగడ్డ శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ విజయశాంతిని వారి నివాసంలో కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుు ప్కుంటూ ఆయురారోగ్యాలతో, మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## సురేష్ కుమార్ ను సన్మానించిన సంబు ప్రభాకర్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
సమాజ సేవ చేయడంతో పాటు పేద, మద్య తరగతి ప్రజల అవసరాలకు నీను ముందుంటా అని సేవభావంతో ముందుకు వస్తున్న సురేష్ కుమార్ కృషి పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్ కొనియాడారు. సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ పట్టణంలోని బి ఆర్ టి యు కార్యాలయంలో సురేష్ కుమార్ చేసిన సేవలను గుర్తిస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. సురేష్ కుమార్ లాంటి వారిని చూసి చాలా మంది సేవ కార్యక్రమాలు చేసేందుకు ముందుకువస్తారని సంబు ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పాల్గొన్నారు

## మాద్రక ద్రవ్యాలపై విద్యార్థి అవగాహన





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సదాశివపేట వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్య నిర్మూలన అవగాహన కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా ఆత్మక ్హరు గ్రామంలో హై స్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విధ్యార్థి విద్యార్థులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు మరియు గ్రామ యువత తహసిల్దార్ సదాశివపేట ముఖ్య అతిథిగా పాల్గొనగా సుమారు 50 పళ్ళ మొక్కలు నాటడమే కాకుండా మాదక ద్రవ్యాలు వాడడం వలన జరిగే దుష్పరిమాణాలు గురించి వివరించడం జరిగింది

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ ప్రసాద్ బలిదాన్ దివాస్ జన్మదిన వేడుకలు



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**
/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ జూన్ 23 4వ వర్డ్ నుండి జూలై 6 వరకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జన్మదిన వరకు జరగబోయే కార్యక్రమాల్లో భాగంగా 24/6/2025 మంగళవారం ఈ రోజు ఉదయం 10:30 నిమిషాలకు మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ వేణుగోపాల్ ఆద్వర్యంలో నాగారం మున్సిపాలిటీ ఆర్ ఎల్ నగర్ శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అమ్మ పేరు మీద మొక్క నాటే కార్యక్రమం మరియు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్టేట్ సెక్రెటరీ కొల్లి మాధవి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనన్న నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి జిల్లా సెక్రటరీ శ్యాంసుందర శర్మ శ్రీనివాస్ గౌడ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్ సంధ్యారెడ్డి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,పోతంశెట్టి సురేందర్, శ్రీనివాస్,జ్యోతి పాండే శైలజ ,విజయలక్ష్మి ,శారద మరియు మండల మహిళలు, మహిళ మోర్చా నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్నివిజయవంతంచేయటం జరిగింది.

## జూలై నెలలో తిరుమలలో విశేష ఉత్సవాలు

**తిరుమల,24జూన్(వాస్తవ ఆంధ్ర)**తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై నెలలో జరగనున్న ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.
- జూలై 5న పెరియాళ్వార్ శాత్తుమొర.
- జూలై 6న శయన ఏకాదశి, చాతుర్మాస్య వ్రతారంభం.
- జూలై 7న శ్రీనాథ మునుల వర్ష తిరు నక్షత్రం.
- జూలై 10న గురు పౌర్ణమి గరుడసేవ.
- జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థానం.
- జూలై 25న చక్రతాళ్వార్ వర్ష తిరు నక్షత్రం.
- జూలై 28న తిరుమల శ్రీవారు పురిశైవారి తోటకు వేంచేపు.
- జూలై 29న గరుడ పంచమి, తిరుమల శ్రీవారి గరుడసేవ.
- జూలై 30న కల్కి జయంతి, కశ్యప మహర్షి జయంతి.



## నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు.. ఓదెలలో నేత్రదానం



**ఓదెల, జూన్ 24 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో నేత్రదానం చేసిన ఎంబాడి చంద్రయ్య సంస్మరణ సభ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మరణాంతరం కండ్లు మట్టిలో కలిసిపోవడం కంటే, దానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన వారవుతారన్నారు.ప్రజలు మూఢనమ్మకాలను వదిలి మరణించిన తర్వాత నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, క్యాతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణ పరిరక్షణను కాపాడండి : సీఐ రంగాకృష్ణ

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి: కమిషనర్ గణేష్ రెడ్డి**





**తూప్రాన్** నాశముక్త భారత్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రలోని పెద్ద చెరువు కట్టపై ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించబడింది (సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం). ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ రంగా కృష్ణపాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు సీఐ రంగకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తోంది అని చెప్పారు.అనంతరం తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎస్సై శివనందం తో కలిసి మొక్కలు నాటి, నాశముక్త భారత్ లక్ష్యాలపై విలువైన సందేశాన్ని అందించారు.మత్తుకు వ్యతిరేకంగా సమాజంలో మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకి కట్టుబడి ఉండాలని, విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎస్ఐ శివానందం, దుర్గయ్య, మధు, భాస్కర్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్" పా"ను కలిసిన బి ఎం ఎస్ నాయకులు



**గోదావరిఖని,జూన్24,**
ఇటీవలే నూతనంగా సింగరేణి డైరెక్టర్" పా"గౌతం పోట్రూ ను హైదరాబాదులోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి సారంగపాణి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ కంపెనీ అభివృద్ధిలో మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నూతన బొగ్గు బావులు సాధనలో నూతన ఉద్యోగాల కల్పనలో డైరెక్టర్ దృష్టి పెట్టాలని కోరారు. గత కొద్ది సంవత్సరాలుగా మరుగున ఉన్న మారుపేర్ల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ఉద్యోగాలు కల్పించాలని, వినతి పత్రం అందజేశారు. ఏరియా ఆసుపత్రి, ప్రధాన ఆసుపత్రిలో, వైద్యుల కొరత ఉందని, తాత్కాలిక ఉపశమనముగా ప్రతి సంవత్సరం ఎంబిఎస్-ఎస్ విద్యార్థులకు ఇచ్చే హౌస్ సర్జన్లను ఎండి, ఎమ్మెస్ చదువుకునే వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి మాదిరిగా మూడు నెలల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ప్రోగ్రామ్ను దానితోపాటు పీజీ ఒక సంవత్సరం రెసిడెన్సి ప్రోగ్రామ్స్ ను ఏరియా ఆసుపత్రి ప్రధాన ఆసుపత్రులలో కల్పించడానికి కృషి చేయాలని కోరారు. సారంగపాణి తో పాటు ఆకుల హరిణ్, మొగిలి పాక రవి, సాయి వేణి సతీష్, పాక కృష్ణ, తదితరులు ఉన్నారు.

## సీఎస్పీలో నెలకొన్న సమస్యలపై ఎస్ ఈ కి వినతి.



**గోదావరిఖని జూన్ 24,**
సింగరేణి ఒకటవ సీఎస్పీలో పలు సమస్యలు పరిష్కరించాలని, ఏఐటీయూసీ ఇన్చార్జ్ సయ్యద్ సోహెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ ఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎస్పీలో పలు సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పలు విభాగాలు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ముఖ్యంగా కన్వేయర్ ఆపరేటర్, సెంటింగ్ మజ్దూర్ టెండల్ ప్రమోషన్లు కల్పించాలని, చాలామంది కార్మికులు కొన్ని సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్నారని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టెక్నీషియన్, టెక్నికల్ సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని, యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ పైడీశ్వర్ కు అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు వెంకట్ రెడ్డి, ఫిట్ కార్యదర్శి బండి మల్లేష్, సమ్మయ్య తో పాటు, ఏఐటియుసి కార్యకర్తలు, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**గోదావరిఖని,జూన్24,**
గోదావరిఖని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని.గణేష్ నగర్ నివసి కట్కోజ్వల సదానందం చారి కి, మంగళవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు, పురోహితులు .రామోఘల దామోదర్ శర్మ 25 కేజీల బియ్యం బ్యాగ్ ను అందజేశారు. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ. గత ఆరు నెలలుగా సదానందం చారి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితమై ఎలాంటి పని చెయ్యని పరిస్థితుల్లో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ తమ సంస్థను సహాయం కోరగా, గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ బాధ్యులు పురోహితులు దామోదర్ శర్మ ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే సదానందం చారి కి ఆర్థిక సహాయం అందించాలని దాతలను సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు చందనాల రాజేష్, 45వ డివిజన్ సంస్థ ఆర్గనైజర్ గడవేన సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 28న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి ప్రతినిధి,జూన్ 24**
జల్లా లోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 28న శనివారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో 40 ఫార్మసిస్ట్, 20 ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు జూన్ 28 ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో %=శీశీఎ చీశీ%. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7207917714, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇద్దరికీ చూపునిచ్చిన ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు



**గోదావరిఖనిజూన్24**
అనారోగ్యంతో అకాల మరణం చెందిన ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు చికుముల గట్టయ్య(45).. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న కొడుకు, ఇద్దరు బిడ్డలు .. తన తండ్రి చూపు సజీవంగా ఉండాలని నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని నర్రశాలపల్లికి చెందిన చిలుముల గట్టయ్య ఎన్టీపీసీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడుగా పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో అపస్మారక స్థితిలో ఉన్న గట్టయ్యను, చికిత్స కోసం హుటాహుటిన గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. గట్టయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ తోపాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ ఇంచార్జి ఈదునూరి రవి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన మృతుని భార్య లక్ష్మీ, కొడుకు నరసింహ రాజు, కూతురు, కోడలు సౌమ్య - అనిల్ కుమార్, కూతురు ఇందు ముందుకు వచ్చారు. ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో గట్టయ్య నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితం ్లు అభినందించారు. గట్టయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## జూలై 17న రైల్ రోకో.. లెఫ్ట్ పార్టీల మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ :** విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్ రోకోకు మద్దతివ్వాలని వామపక్ష పార్టీలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (%మీాజ ఖుజఙ్ఘు%) కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయంలోని ఎంబీ భవన్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అడిక్‌మెట్‌లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, జేవీ చలపతి రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోవర్ధన్ తో ఎమ్మెల్సీ కవిత వేర్వేరుగా భేటీ అయ్యారు.బీసీ రిజర్వేషన్ల పెంపు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏడాదిగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్వహించామని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతితో పాటు బీసీ సంఘాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు మరో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందని కవిత వెల్లడించారు.ఈ బిల్లును పంపి మూడు నెలలవుతున్నా అమలు చేయడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయడం లేదని ఎమ్మెల్సీ మండిపడ్డారు. అందుకే జూలై 17న రైల్ రోకోకు పిలుకామారెడ్డి బీసీ డిక్లరేషన్' అమలు కోసం తాము రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని.. తమ ఉద్యమాలకు తలొగ్గి అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు ఆమోదించినా వాటికి చట్టబద్ధత కల్పించడానికి ఏమాత్రం ప్రయత్నించడం లేదని ఆమె దుయ్యబట్టారు. ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీతో ఒక్కసారి కూడా బీసీ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తేలేదని కవిత తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని.. కేంద్రం బీసీ బిల్లు కు ఆమోద ముద్ర వేయాలంటే ఉద్యమబాట ఒక్కటే మార్గమని కవిత అన్నారు. అందుకే రైల్ రోకోకు పిలుపునిచ్చామని, తమతో కలిసి వచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి రైల్ రోకో నిర్వహిస్తామని ఆమె లెఫ్ట్ నేతలకు తెలిపారు.ఆ విగ్రహాలను గాంధీ భవన్‌కు పంపిస్తాం అధికారంలో ఉన్నామని ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్లలో కాంగ్రెస్ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తుందని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాలను గౌరవ మర్యాదలతో గాంధీ భవన్‌కు పంపిస్తామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. తెలంగాణ ఉద్యమ ప్రతీకగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేయడం సరికాదని.. అది కాంగ్రెస్ తల్లి అని తాము మొదటి నుంచి చెప్తున్నామని ఈ సందర్భంగా కవిత గుర్తు చేశారు.పునిచ్చామని.. ఈ ఆందోళనకు మద ్దతునివ్వాలనికమిత లెఫ్ట్ నేతలకు విజ్ఞప్తి చేశారు.

## మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



**ధర్మారం జూన్ 24:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర భూతగడ్డ సతీష్ (36) అనే వ్యక్తి మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సతీష్ కు భార్య శ్రీలత తో పాటు ముగ్గురు పిల్లలు సంతానం ఉన్నారు. సతీష్ కొంతకాలం పాటు గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్ ఉద్యోగిగా పని చేశాడు. కుటుంబాన్ని పోషిస్తూ వచ్చాడు .ఈ క్రమంలో అతడు మద్యం తాగుడుకు బానిస అయినాడు.ఈనెల 20న సతీష్ దొంగతుర్తి గ్రామానికి వచ్చాడు. గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్దకు చేరుకొని మద్యం తాగిన మైకంలో కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్ ద్వారా వీడియో కాల్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బా చూపించాడు. వీడియో కాల్ చేశాడు. సమాచారం తెలుసుకున్న సతీష్ కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని అతనిని చికిత్స నిమిత్తం తరలించారు.చికిత్స పొందుతుండగానే పరిస్థితి విషమించి సోమవారం రాత్రి సతీష్ మరణించినట్లు స్థానిక ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. సతీష్ మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడ పోస్టుమార్టం నిర్వహించారు. మంగళవారం మృతుడి భార్య శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బోనాల ఉత్సవాలకు రెడీ - పట్టువస్త్రాలను

# సమర్పించే ప్రముఖుల వీరే



**హైదరాబాద్, :** ఆషాఢ మాసం లోబోనాల పండుగకు హైదరాబాద్ లో ఆలయా లు ముస్తాభవుతున్నాయి. ఈ మేరకు త్రిసిటీ పరిధిలోని వివిధ ఆలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించే మంత్రులు, ముఖ్య నేతల వివరాలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ వెల్లడించింది. వచ్చే నెల 13న సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి ఆలయంలో బోనాలు పండగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఆగస్టు 20న లాల్ దర్వాజలోని సింహవాహిని మహంకాళి ఆలయానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెళ్లి పట్టు వస్త్రాలు అందజేస్తారు. నాచారంలోని మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవస్థానానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. కార్వన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పట్టువస్త్రాలు సమర్పిస్తారు. చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర ఆర్ అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేస్తారు. హరిబౌలిలోని అక్కన్న మాదన్న ఆలయంలో ఐటీ శాఖ మంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చిలకలగూడలోని కట్ట మైసమ్మ ఆలయంలో రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆగస్టు 1న బల్కంపేటలోని ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో అమ్మవార్లకు రాష్ట్ర దేవదాయ శాఖ మంతి కొండా సురేఖ, అలాగే రాష్ట్ర రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు అందజేయనున్నారు. గోల్కొండ కోటలోని జగదాంబ మహంకాళి ఆలయానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ వెళ్లి పట్టువస్త్రాలు అందజేయనున్నారు. వచ్చే నెల 20న సబ్జిమండిలోని నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, మిరాలం మండిలోని మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, బేలలోని ముత్యాలమ్మ ఆలయంలో మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి, గౌలిపూరలోని మహంకాళి ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. సుల్తాన్ షాహీలోని జగదాంబ ఆలయానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉప్పుగూడలోని మహంకాళి ఆలయానికి గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి చైర్మన్, బోయిగూడలోని బంగారు మైసమ్మ ఆలయానికి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయానికి గద్వాల విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ మేయర్, అంబర్ పేట్‌లోని మహంకాళి ఆలయానికి బండా ప్రకాష్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్, అలియాబాద్ దర్బార్ మైసమ్మ ఆలయానికి డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్ ప్రభుత్వం తరపున హాజరై అయా ఆలయాల అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు

# ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల హవా

**రంగారెడ్డి, జూన్ 24):** రంగారెడ్డి జిల్లాలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ) హవా కొనసాగుతుంది. అధికారులు పర్మనెంట్ ఉద్యోగులను పక్కనపెట్టి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కీలక బాధ్యతలు అప్పగిస్తుండడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడుతుందని ఆరోపణలు వస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెద్దపీట వేసి వారిద్వారా తమ కార్యకలాపాలను సాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. జిల్లాలోని ముఖ్యమైన రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, రిజిస్ట్రేషన్లు వంటి కీలక కార్యాలయంలో ఈ తతంగం పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ కార్యాలయంలో పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నప్పటికీ వారికి కీలక బాధ్యతలను అప్పగించడం లేదు. అధికారులు కూడా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ద్వారానే పలు పనులు చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా ఈ కార్యాలయంలో ఎన్నో ఏళ్లుగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు వారికి బదిలీలు కూడా లేవు. దీంతో ఆయా కార్యాలయాల్లో పాతుకపోయినా అవుట్‌సోర్సింగ్‌లు అధికారి పనులతోపాటు తమ పనులు కూడా చేసుకుంటున్నారు. అనధికార పనులకు అధికారులు అవుట్‌సోర్సింగ్‌లను వాడుకొని పనులు చక్కబెట్టుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ చుట్టూ ఉన్న రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్యాలయాలు కీలకంగా మారాయి. కార్యాలయంలో పనులు జరగాలంటే ముడుపులు ముట్ట చెప్పాల్సిందే. పర్మనెంట్ ఉద్యోగులతో కాని పనులు కూడా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ద్వారా అవుతున్నాయని ప్రచారం ఉంది. జిల్లాలో భూముల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, ఇరిగేషన్ శాఖలకు అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. రికార్డుల మార్పుతో రెవెన్యూ రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ల నుంచి మినాయింపు వంటి అంశాలు ఇరిగేషన్‌కు సంబంధాలు ఉన్నాయి. దీంతో ఈ



మూడు శాఖలు కీలకంగా మారడంతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు అధికారుల కనుసన్నల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని అభియోగాలు ఉన్నాయి. అలాగే మున్సిపల్ కార్యాలయంలో భవన నిర్మాణాల అనుమతులు, లైసెన్సుల జారీ వంటి కీలక బాధ్యతలు కూడా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అప్పగిస్తున్నారు. కీలక బాధ్యతలు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కాకుండా పర్మనెంట్ ఉద్యోగులకు ఇవ్వాలని ఉన్న నిబంధనలను అధికారులు పక్కనపెట్టి తమకు అనుకూలంగా ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పక్కన పెట్టుకొని పనులు సాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్‌ల ఇష్టారాజ్యం..రంగారెడ్డి జిల్లాలోని కీలకమైన ఇబ్రహీంపట్నం, తుక్కుగూడ, పెద్ద అంబర్‌పేట, ఆదిభట్ల వంటి మున్సిపాలిటీలలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఓ సంస్థకు చెందిన ప్రైవేటు ఉద్యోగి లైసెన్సులో జారీతో పాటు డీజిల్, పెట్రోల్ వినియోగం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అలాగే ఇతర మున్సిపాలిటీలలో కూడా కీలకమైన పనులను అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఇదే తంతు..ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కీలకంగా మారారు. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, లేవుట్ల ఏర్పాటులో ఇరిగేషన్ అధికారుల ఎన్‌ఓసీ, ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ల ధ్రువీకరణ వంటి కీలక బాధ్యతలు కూడా అవుట్‌సోర్సింగ్‌కి అప్పగించడం వల్ల జిల్లా పరిధిలోని అనేక లేఔట్లకు అక్రమంగా ఎన్‌ఓసీలు జారీ చేశారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఇరిగేషన్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి చెప్పిందే వేదంగా మారింది. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేట్‌లే అధికం. రంగారెడ్డి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల కంటే అవుట్‌సోర్సింగ్, ప్రైవేటు ఉద్యోగులే అధికంగా ఉన్నారు. అవుట్‌సోర్సింగ్, ప్రైవేటు ఉద్యోగుల కనుసనల్లోనే ఈ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యాలయంలో ముడుపులు లేనిదే పనులు ముందుకు జరగడంలేదని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పరిధిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల అవుట్‌సోర్సింగ్ ప్రైవేటు ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, హయత్ నగర్ వంటి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్స్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చెప్పిన పనులు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. నేరుగా ఎవరైనా తమ పనుల కోసం వెళితే పక్కన పెడుతున్నారని బాధితులు వాపోతున్నారు జిల్లా పరిధిలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలపై కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## పదో తరగతిలోనే ప్రేమ ఏంటని మందలించిందని..

# ప్రియునితో కలిసి తల్లిని చంపిన కూతురు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని జీడిమెట్లలో దారుణం చోటు చేసుకున్నది. పదో తరగతిలోనే ప్రేమ ఎంటని మందలించిన తల్లిని ప్రియునితో కలిసి చంపేసింది. ఎస్ఎల్‌బీ నగర్‌కు చెందిన సట్ల అంజలి (39), తేజశ్రీ తల్లీ కూతుళ్లు. తేజశ్రీ ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నది. పగిల్ల శివ (19) అనే యువకుడిని గత కొంతకాలంగా ప్రేమిస్తున్నది. విషయం తెలుసుకున్న తల్లి అంజలి.. పదో తరగతిలోనే ప్రేమ ఏంటని తేజశ్రీని మందలించింది. బుద్ధిగా చదువుకోవాలని సూచించింది. దీంతో వారం రోజుల క్రితం శివతో కలిసి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బాలిక కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కిడ్నాప్ కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే మూడు రోజుల క్రితం తిరిగి ఇంటికి వచ్చిన తేజశ్రీ.. తల్లి అడ్డు తొలగించుకోవాలని ప్రియుడు శివతో కలిసి ప్లాన్ చేసింది. దీంతో సోమవారం



సాయంత్రం తన తమ్ముడు పగిల్ల యశ్వంత్ (19)తో కలిసి జీడిమెట్ల వచ్చిన శివ.. తేజశ్రీ ఇంటికి వెళ్లారు. అంజలి ఇంట్లో పూజచేసుకుంటుండగా ఆమెపై వెనుక నుంచి దాడిచేసిన శివ.. బెడ్‌షీట్‌లో ఆమె ముఖాన్ని కప్పేశాడు. అనంతరం తేజశ్రీ తన తల్లి తలపై సుత్తితో కొట్టడంతో స్పృహ కోల్పోయింది. దీంతో శివ తమ్ముడు యశ్వంత్ ఆమె పీకను కత్తితో కోయడంతో అక్కడికక్కడే మృతిచెందింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం.

# వరుణ దేవా కరుణించవా

## వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపులు

**జహీరాబాద్, :** వర్షాలు కురుస్తాయనే ఆశతో విత్తనాలు నాటిన పత్తి రైతులు వరుణుడు ముఖం చాటేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కోసం వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ వానాకాలంలో ఆలస్యంగా రుతుపవనాలు రావడంతో అక్కడక్కడా వర్షాలు కురిసాయి.




రైతులు దుక్కి దున్ని అచ్చు తోలి, పత్తి విత్తనాలు విత్తారు. అయితే విత్తిన నాటి నుంచి నేటి వరకు వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు పొట్టిపోతున్నాయి. కొంత మంది బోరు, బావులు ఉన్న రైతులు స్పింక్లర్లు, డ్రిప్ పైపులతో నేలను తడుపుతున్నారు. విత్తనాలు మొలకెత్తేందుకు నానా తంటాలు పడుతున్నారు. చాలా మంది రైతులు ముందస్తు వర్షాలు కురువడంతో సాగకు భూములను చదును చేసి దుక్కులు దున్ని విత్తులు వేశారు. వర్షాకాలం ప్రారంభ దశలో ముందు మురిపించిన వర్షం.. ఆపై మిన్నకుండి పోయింది. దీంతో పంట చేలో మొలకలకు బదులుగా రైతుల గుండెల్లో కరువు రక్కసి కాటేస్తుందన్న భయం పరుగె డుతుందిపంటల సాగుల కోసం అప్పులు తెచ్చి మొక్కలకు ప్రాణం పోశారు. ఆ మొక్కల ప్రాణం వర్షపు చినుకులతో చిగురించాలని ఆశగా వానదేవుడా.. కరుణించవా అంటూ గ్రామాల్లో గ్రామ దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేస్తూ ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు. కొందరు రైతులు పొలాల్లో మొలికెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు డ్రిప్ స్పింగ్ ద్వారా సాగునీటి అందించి కాపాడుకునేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు రైతుల ఒదరూ ఆకాశం పు చూస్తూ వానమ్మ వానమ్మ ఒక్క సారైన వచ్చి పోయే వానమ్మ అంటూ కంట పడిన దేవుళ్లను మొక్కుతున్నారు. రైతుల మొరను విని వాన దేవుడు కరుణించాలని.. వర్షాలు సమృద్ధిగా కురువాలని ఆశిద్దాం.. రైతన్నను ఆశీర్వదిద్దాం.

# జగిత్యాల రైస్‌మిల్లులో భారీ స్కాం: అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్

## దాడులు, కోట్ల విలువైన బియ్యం గుర్తింపు

**జగిత్యాల, జూన్ 24 :** జగిత్యాల జిల్లాలోని ఓ రైస్‌మిల్లులో భారీ కుంభకోణం వెలుగుచూసింది. జగిత్యాల సమీపంలోని రఘురాముల కోట గ్రామ శివారులో ఉన్న ఓ రైస్‌మిల్లుపై సోమవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతున్నట్లు గుర్తించారు. జగిత్యాలకు చెందిన ఓ రైస్‌మిల్లు యజమానికి మూడు నాలుగు రైస్‌మిల్లులు ఉన్నాయని, వాటి ద్వారా పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్నాడనే పక్కా సమాచారం మేరకు స్టేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు రఘురాముల కోటలోని రైస్‌మిల్లుపై దాడులు చేశారు. అర్ధరాత్రి ఒక ట్రక్కులో రేషన్ బియ్యం మిల్లుకు తరలిస్తుండగా, ఆ ట్రక్కును అనుసరించిన అధికారులు రైస్‌మిల్లును సీజ్ చేసినట్లు తెలుస్తోంది. మిల్లులో బియ్యం



నిల్వలకు, ప్రభుత్వ ధాన్యం లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ స్కాం విలువ కోట్ల రూపాయల్లో ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. సీజ్ చేసిన రైస్‌మిల్లుకు పోలీసు పహారా ఏర్పాటు చేశారు. మంగళవారం పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రాత్రి వరకు వివరాలు వెల్లడించే అవకాశం ఉందని అధికారులు తెలి పారు. కాగా, సీజ్ చేసిన రైస్‌మిల్లును వదిలిపెట్టాలని, విషయాన్ని చూసీచూడనట్లు వ్యవహరించాలని అధికారులపై తీవ్ర రాజకీయ ఒత్తిడి వస్తున్నట్లు సమాచారం. సదరు రైస్‌మిల్లు యజమాని తనకున్న యజమానికిపలుకుబడితో మంత్రులు, ఎమ్మెల్యేల స్థాయికి విషయాన్ని తీసుకెళ్లి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతల సహకారం

## అభినందనీయం : ఆర్డీఓ సూర్యనారాయణ

**కోదాడ రూరల్, జూన్ 24 :** ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధి కాపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 %-% 2025 విద్యా సంవత్సరం పదో తరగతి



వార్షిక ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిని నలుగురు విద్యార్థులకు గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు తన తల్లిదండ్రులు సుబ్బారావు, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు ఆర్డీఓను శాలువతో సత్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ముత్తవరపు రామారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నల్లూరి రవి, నంబూరి లక్ష్మయ్య, వెంకటేశ్వర్‌రావు, వీరపునేని కొండయ్య, జిల్లెపల్లి శ్రీనివాస్, బడిశ నరసింహారావు, హనుమంతరావు, అన్నబత్తుల రామయ్య, సుబ్బారావు, కాసాని వీరయ్య, బాలేబోయిన సతీశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి : హరీశ్ రావు

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి 12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని ధ్వజమెత్తారు. గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే అని మండిపడ్డారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావ్ రేవంత్ రెడ్డి..? రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా? రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా? రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా? అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా? 1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా? ప్రీమియం చెల్లించక రైతు బీమా



అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా? పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా? దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా? లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా? ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వనందుకా? ధాన్యం కొనుగోళ్ళ సక్రమంగా జరపనందుకా? జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ను అటకెక్కించినందుకా? మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా? ఎందుకు సంబురాలు చేస్తున్నావు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకు పోయాయి. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందో ళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకా లు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలు తున్నడు. బీఆర్ఎస్ పార్టీది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, కాంగ్రెస్ పార్టీది రైతు సంక్షోభ ప్రభుత్వం. కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే, మీరు ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇచ్చి మభ్య పెట్టాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో చేస్తున్న నీ జిమ్మిక్కులను రైతులు నమ్మరు. రైతులను కన్నీళ్లు పెట్టించినందుకు, ఉసురు తీసుకున్నందుకు విజయోత్సవాలు కాదు క్షమాపణలు చెప్పండి. ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# కాపుగల్లుకు వంద ఎల్ఈడీ వీధిలైట్లు బహూకరణ

**కోదాడ రూరల్, జూన్ 24 :** కోదాడ మండల పరిధి కాపుగల్లు గ్రామ వాసి, బీఆర్ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు గ్రామానికి రూ.లక్ష విలువ గల 100 ఎల్ఈడీ వీధిలైట్లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణాలకు ధీటుగా పల్లెలు అభివృద్ధి సాధిస్తే, రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పల్లెలు అభివృద్ధికి ఆమాడ దూరంలో నిలిచాయన్నారు. ఇప్పటికైనా పల్లెల అభివృద్ధికి



ప్రభుత్వం దృష్టి సారించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. పట్టణాలకు ధీటుగా పల్లెలు అభివృద్ధిఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా బోసుబాబు, గోపి, కాసాని గోపి, శ్రీను, వెంకటనారాయణ, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, నరేశ్, సీతారాములు పాల్గొన్నారు.

## యువత దుష్ప్రభావాల భారిన పడకుండా ఉండాలి : ఎస్ఐ ప్రసాద్




**పెద్దవూర, జూన్ 24 :** యువత దుష్ప్రభావాల భారిన పడకుండా ఉండాలని పెద్దవూర ఎస్ఐ వై.ప్రసాద్ అన్నారు. మంగళవారం పెద్దవూరలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ జూనియర్ కాలేజీలో ప్రధానోపాధ్యాయుడు మంగ్తా భుక్యా అధ్యక్షతన జరిగిన మాదక ద్రవ్యాల నిరోదక అవగాహన సదస్సుకు ఆయ న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాద క ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే అనారోగ్య ప్రభావాలు, ఆర్థిక, సామాజిక దుష్పరిణా మాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్య త్ను పాడుచేసుకోవద్దన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీపీ మధుసూదన్, జేఎల్ పరశురామ్, యాదగిరి, శ్రీనివాస్, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆ వ్యాఖ్యలు బీజేపీలో చేరికకు సంకేతాలు కావు : శశిథరూర్



**'ఢిల్లీ** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శశిథరూర్మోదీ ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా మోదీ ప్రభుత్వ విదేశాంగ విధా నాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో ఆయన బీజేపీలో లో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుక న్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా థరూర్ స్పందించారు.అది ఆపరేషన్ సింధూర్ విజయాన్ని వివరించిన వ్యాసమని, అన్ని పార్టీల ఐక్య తను అది చెబుతోందని శశిథరూర్ అన్నారు. ఇతర దేశాలతో సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని తాను చెప్పానని తెలిపారు. ఇది బీజేపీ లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించినది కాదు, ఇది భారత విదేశాంగ విధానం గురించి మాత్రమేనని అన్నారు. తాను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పానని గుర్తుచేశారు. తాను ఇలా మాట్లాడటం బీజేపీలో చేరడానికి సంకేతం కాదని, ఇది సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం జాతీయ ఐక్యతకు సంబంధించిందని ఆయన పేర్కొన్నారు.శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం ఎక్స్లో పోస్టు చేసింది. ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆ వ్యాసంలో థరూర్ అభిప్రాయాలు ఉండటం గమనార్హం. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సింధూర్తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటి చెప్పిందని తెలిపారు. ఇది మన విదేశాంగ విధానానికికీలకఘట్టాన్ని అందించిందని

## కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది.. ఇరాన్ కీలక ప్రకటన



**ఇరాన్** కీలక ప్రకటన చేసింది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినట్లు ప్రకటించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చే ముందు ఇజ్రాయెల్పై చివరి క్షిపణి ప్రయోగించినట్లు వెల్లడించింది. ఇరాన్ ప్రకటనతో ఇజ్రాయెల్తో 12 రోజులుగా సాగిన యుద్ధం ముగిసింది.మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ణశీఆఖ్రీ౦ ఎతీబఎజా%) ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. యుద్ధం ముగిసిందంటూ ట్రూత్లో పోస్టు పెట్టారు. 12 రోజుల యుద్ధానికి ముగింపు అని పేర్కొన్నారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభిస్తుంది. ఇజ్రాయెల్ దానిని అనుసరిస్తుంది. దీంతో 12 రోజుల యుద్ధం ముగియనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాలి. అన్నీ సరిగానే జరుగుతాయని భావిస్తున్నా. ఈ యుద్ధం ఏండ్ల తరబడి కొనసాగితే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ అన్నారు.అయితే ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ (%ణశీఆఖ్రీ౦ ఎతీబఎజా%) చేసిన ప్రకటనను ముందు టెహ్రాన్ ఖండించిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణపై గానీ, సైనిక కార్యకలాపాలను ఆపేందుకుగానీ ఇప్పటివరకు తమ మధ్య ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చి వెల్లడించారు. అయితే యుద్ధం కొనసాగించాలన్న ఆలోచన తమకు లేదని తెలిపారు. ఇరాన్పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించింది. వాళ్లు దాడులు ఆపితే తాము ఆపేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతానికి కాల్పుల విరమణపై ఎలాంటి ఒప్పందం జరుగలేదు. సైనిక కార్యకలాపాల విరమణపై తుది నిర్ణయం తీసకుంటామని చెప్పారు. అయితే, తాజాగా కాల్పుల విమరణ ఒప్పందం అమల్లోకి వచ్చినట్లు ఇరాన్ ప్రకటించిందికాల్పుల విరమణకు ముందు.. టెల్ అవీవ్పై క్షిపణుల దాడిఈ ప్రకటనకు ముందు ఇవాళ తెల్లవారుజామున 4 గటంల తర్వాత ఇజ్రాయెల్పై ఇరాన్ క్షిపణులను ప్రయోగించింది. ఈ విషయాన్ని ఐడీఎఫ్ కూడా ధ్రువీకరించింది. టెహ్రాన్ క్షిపణి దాడులతో దక్షిణ, మధ్య ఇజ్రాయెల్ అంతటా సైరన్ల మోత మోగింది. ఇరాన్ క్షిపణులు దూసుకొస్తున్న నేపథ్యంలో ప్రజల సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఐడీఎఫ్ సూచించింది. మరోవైపు తాజా దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, వారిలో కొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.


## ఇజ్రాయెల్ ఆరోపణను ఖండించిన టెహ్రాన్

### ఇప్పటికీ తమ చేతులు ట్రిగ్గర్పైనే ఉన్నాయంటూ హెచ్చరిక



**ఇరాన్** గత 12 రోజులుగా ఆయుధాలతో యుద్ధం చేసుకున్న ఇజ్రాయెల్-ఇరాన్.. ఇప్పుడు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నాయి. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కాల్పుల విరమణను ఇరాన్ ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే టెహ్రాన్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, తమపై క్షిపణులతో దాడులకు దిగిందని టెల్అవీవ్ ఆరోపిస్తోంది. ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్కు గట్టిగా బదులిస్తామని హెచ్చరించింది. టెల్ అవీవ్ ఆరోపణలను టెహ్రాన్ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయెల్పై తాము ఎలాంటి దాడులూ చేయలేదని ఇరాన్ సైనికాధికారులు వెల్లడించారు. శత్రువుల మాటలపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ తమ చేతులు ట్రిగ్గర్పైనే ఉన్నాయని వెల్లడించారు. శత్రువు చేసే ఏదైనా దురాక్రమణకు నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. ఇరాన్ మాట తప్పింది.. ఇజ్రాయెల్కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన రెండు గంటలకే తమ గగనతలంపైకి ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణలు దూసుకొచ్చాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్లో సైరన్లు మోగాయని, ఆయా ప్రాంతాల ప్రజలు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని ఆదేశాలు వెళ్లాయని వెల్లడించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్పై గట్టిగా స్పందించాలని తాను ఐడీఎఫ్ను ఆదేశించానని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తెలిపారు. టెహ్రాన్లోని అతి ముఖ్యమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని సూచించినట్లు వెల్లడించారు. తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని అప్రమత్తంగా ఉండాలనిహెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు.

## హీరో విజయ్కి అన్నాడీఎంకే గాలం డిప్యూటీ సీఎం పదవి ఆఫర్



**చెన్నై:** డీఎంకే ప్రభుత్వాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్న అన్నాడీఎంకే విజయ్ విషయంలో ఒక మెట్టు దిగిందా?.. 'కలిసివుంటేనే కలదు సుఖం' అన్న నానుడి చందాన ప్రతిపక్ష ఓట్లు చీలకుండా ఉండేందుకు టీవీకేతో పొత్తుకు అన్ని ప్రయత్నాలు మొదలుపెట్టిందా?.. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే విజయ్కు ఉపముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిందా?.. అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికలకు పది నెలలే సమయం ఉండటంతో ప్రధాన పార్టీలు బలమైన కూటములను ఏర్పాటు చేసుకునే సన్నాహాల్లో తలమునకలైవున్నాయి.డీఎంకే కూటమిలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, డీపీఐ, ఎండీఎంకే ముస్లింలీగ్, కొంగు మక్కల్ దేశీయ కట్చి, మనిదనేయమక్కల్ కట్చి ఫార్వర్డ్ బ్లాక్, తమిళగ వాళ్వురిమై కట్చి, మక్కల్ విడుదలై కట్చి, ఆది తమిళర్పేరవై, ఎంఎన్ఎం పార్టీలున్నాయి. ఆ కూటమిలో చేరేందుకు పీఎంకేలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం బీజేపీతో పొత్తు ఖరారు చేసుకున్న అన్నాడీఎంకే రాష్ట్రంలో ఎన్డీయేకు నాయకత్వం వహించబోతోంది.ఈ నేపథ్యంలో విజయ్ నేతృత్వంలోని టీవీకేను తమ కూటమిలోకి చేర్చుకునేందుకు అన్నాడీఎంకే అధినేత ఈపీఎస్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. అన్నాడీఎంకేకు, విజయ్కు గణనీయంగా ఓటు బ్యాంకు సమకూరే అవకాశముందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అయితే రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే మాత్రం ప్రతిపక్ష ఓట్లు చీలిపోయే అవకాశముందని సూచిస్తున్నాయి. దీంతో ఆ ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు టీవీకేను తమ కూటమిలో చేర్చుకోవడమే మంచిదని అన్నాడీఎంకే, బీజేపీ భావిస్తున్నాయి. నిజానికి ఆదిలోనే అన్నాడీఎంకే-టీవీకే కలిసి సాగినట్లుగా కనిపించింది.ఆ తరువాత విజయ్ పార్టీ నుంచి వచ్చిన గొంతెమ్మ కోర్కెలతో బేజారెత్తిపోయిన అన్నాడీఎంకే దూరంగా జరిగింది. కానీ మళ్లీ అధికారం చేపట్టాలంటే ఆయనతో రాజీ చేసుకోవడమే మంచిదన్న కోణంలో ఈపీఎస్ భావిస్తున్నట్లు తెలిసింది. బీజేపీ నేతలు కూడా ఇదే ఆలోచనతో ఉండడంతో విజయ్ను తమ దరి చేర్చుకునే సన్నాహాలు ముమ్మరమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా తమ కూటమి గెలిస్తే విజయ్కి ఉపముఖ్యమంత్రి పదవితో పాటు గణనీయ స్థాయిలో మంత్రి పదవులు కూడా ఇస్తామని ఆఫర్ చేసినట్లు సమాచారం. బలహీనవర్గాల ఓటు బ్యాంక్ ఉన్న డీపీఐని కూడా తమకూటమిలోకి లాగేందుకు ఈపీఎస్ బృందం గట్టిగా ప్రయత్నిస్తోంది. అయితే అటునుంచి అంతగా స్పందన వస్తున్నట్లు కనిపించడం లేదు.

## నీట్ టెస్ట్లో మార్కులు తక్కువొచ్చాయని చితకబాదిన తండ్రి.. బాలిక మృతి



**మహారాష్ట్ర** లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. నీట్ మాక్ టెస్ట్లో తక్కువ మార్కులు తెచ్చుకున్నందుకు 17 ఏళ్ల బాలికను తండ్రి చితకబాదాడు. దెబ్బలు తట్టుకోలేక ఆ బాలిక ప్రాణాలు కోల్పోయింది %పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాంగ్లి జిల్లాకు చెందిన 17 ఏళ్ల సాధన 12వ తరగతి చదువుతోంది. ఆమె నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్)కు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఇటీవలే ప్రిపరేటరీ పరీక్ష రాసింది. అందులో చాలా తక్కువ మార్కులు వచ్చాయి. దీంతో ఆగ్రహించిన తండ్రి దోండిరామ్ భగవాన్ భోస్లే.. సాధనపై శుక్రవారం రాత్రి చెక్క కర్రతో దాడి చేశాడు. తండ్రి కొట్టిన దెబ్బలకు బాలికకు తవ్ర గాయాలయ్యాయి.మరుసటి రోజు తల్లి ప్రీతి బాలికను ఆసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో.. జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో అక్కడ చికిత్స పొందుతూ సాధన మరణించింది. అంత్యక్రియలు పూర్తైన అనంతరం తన భర్తపై ప్రీతి స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన కూతురు 10వ తరగతి పరీక్షల్లో 95 శాతం మార్కులు సాధించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రాథమిక పరీక్షలో మార్కులు తక్కువగా వచ్చిన కారణంగా కుమార్తెను కొట్టినట్లు తెలిపింది. ప్రీతి ఫిర్యాదు మేరకు భగవాన్ భోస్లేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం కస్టడీకి తరలించారు. అతను ఓ ప్రైవేట్ విద్యా సంస్థ ప్రిన్సిపల్గా గుర్తించారు.

## ఐదో రోజు శ్రీధర్ను విచారిస్తున్న ఏసీబీ



**హైదరాబాద్** అక్రమాస్తుల కేసు)లో ఐదో రోజు మంగళవారం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీ లోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారుఈ రోజుతో ఆయన కస్టడీ ముగియనుంది. కోర్టు అనుమతితో మరోసారి శ్రీధర్ను కస్టడీకి తీసుకునే ఆలోచనలో ఏసీబీ అధికారులు అన్నారు. ఇంత వరకు జరిగిన విచారణలో శ్రీధర్ అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్లో పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ బ్యాంకు లాకర్లలో భారీగా ఆస్తి పత్రాలు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు విలువ సుమారు రూ. 5 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశారు.లాకర్లో రూ. 5 కోట్లు స్వాధీనం..కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 6, 7, 8 పనులు పర్యవేక్షించిన నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ అక్రమాస్తుల చిట్టా అంతకంతకు పెరుగుతోంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించిన అధికారులు.. కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో మరికొన్ని ఆస్తుల్ని కనుగొన్నారు. జ్యుడీషియల్ రిమాండ్లో ఉన్న శ్రీధర్ను కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సోమవారం అతని బ్యాంకు లాకర్లను తెరిచారు. వాటిలో దొరికిన స్థిరాస్తుల పత్రాలు, బంగారం విలువ రూ.5 కోట్లపైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి సంబంధించి అరెస్టయిన మిగతా వారు కూడా అక్రమంగా సంపాదించిన సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులుగా పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ క్రమంలో కోర్టు అనుమతితో అతన్ని మరోసారి కస్టడీకి తీసుకుని ప్రశ్నించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మరిన్ని లాకర్లు తెరిచే అవకాశం..అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా పనిచేసిన శ్రీధర్పై ఏసీబీ అధికారులు ఈ నెల 11న కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అధికారుల సోదాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు గుర్తించారు. వాటి విలువ మార్కెట్ లెక్కల ప్రకారం రూ. 150 కోట్ల మేర ఉంటుందని అంచనా. శ్రీధర్ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన అధికారులు తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో తమ కస్టడీలోకి తీసుకుని ఈనెల 20వ తేదీ నుంచి విచారిస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్బీఐలో శ్రీధర్ పేరు మీద ఉన్న లాకర్ను ఆయన సమక్షంలోనే అధికారులు తెరిచారు. ఇందులో పెద్దఎత్తున ఆస్తిపత్రాలు, బంగారు ఆభరణాలు గుర్తించారు. వాటికి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో చివరి రోజైన మంగళవారం మరికొన్ని లాకర్లు కూడా తెరిచే అవకాశం ఉంది.

## హెూటల్స్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి : శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రవణ్



**చిట్యాల. జూన్ 24 :** హెూటళ్ల నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చిట్యాల మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ పరిధిలోని హాటళ్లు, దాబాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హెూటళ్లు, దాబాల్లో పరిశుభత పాటించకపోతే చర్యలు తప్పవన్నారు.వాడే పదార్థాలు రోజుల తరబడి నిల్వ ఉంచక రాదని, వంట సామగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వంటలకు సంబంధించిన ఆహార పదార్థాలను ఎక్కువ రోజులు ఫ్రిజ్లో నిల్వ ఉంచరాదన్నారు. ఎలాంటి మురుగునీరు హెూటళ్ల పరిసరాల్లో ఉండకుండా జాగ్రతలు పాటించాలన్నారు. హెూటళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయనవెంటసురేశ్,మున్సిపల్సిబ్బందిఉన్నారు.

## రైతులను మోసం చేసినందుకా కాంగ్రెస్ సంబురాలు.. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**కార్పొరేషన్, జూన్ 24 :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేసినందుకా కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకునేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు బేడీలు వేసి అరెస్టు చేసినందుకా కాంగ్రెస్ సంబురాలు అని ప్రశ్నించారు. మూడు విడతల రైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగో విడత అరకొరగా రైతు భరోసా ఇస్తుందని ఆరోపించారు.ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా కూడా రైతు భరోసా అమలు మండిపడ్డారు. ఏడాదికి మూడు విడతలు రైతుబంధు ఇవ్వాలని కేసీఆర్ ను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ ఏటా రెండు విడుతలుగా రైతుబంధు అందించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గత మూడు విడతల్లో అరకొరగా నిధులు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రైతు రుణమాఫీ కూడా అంతంత మాత్రంగానే చేసి చేతులు దులుపుకుందని మండ్డిపడ్డారు.ఇప్పుడు ఇస్తున్న రైతు భరోసా కూడా ఎంతమందికి ఇస్తున్నారో ఎవరికి ఇస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేసినందుకా కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకునేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగుకు యోగ్యమైన ప్రతీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా కూడా ఎకరాకు రైతు భరోసా అందిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్ని ఎకరాలకు అందించారో శ్వేత పత్రం విడు దల చేయాలని డిమాండ్ చేశారు. కవులు, రైతు లు, ఉపాధి కూలీలకు ఇస్తామన్న ఆర్థిక సహాయం ఏమైందని ప్రశ్నించారు.బనకచర్యలపై బండి ఎందుకు మాట్లాడడం లేదు..పదే పదే కేసీఆర్ విమర్శిస్తున్న బండి సంజయ్ తెలంగాణకు అన్యాయం చేస్తున్నరైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ బనకచర్ల ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. నీ సోపతి రేవంత్ రెడ్డి తో కలిసి దమ్ముంటే తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎంతసేపు కేసీఆర్ పేరుతో కాలం వెల్లదీయడం తప్ప తెలంగాణ కోసం బండి సంజయ్ ఒక్క అభివృద్ధి పథకమైన తీసుకు వచ్చారా అని ప్రశ్నించారు.

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తెలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి.



ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.




## కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

**• స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు**

**న్యూఢిల్లీ,జూన్:** కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్- ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

## ట్రంప్ ప్రకటనపై సానుకూలత



**- యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం**

**టెహ్రాన్,జూన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు.'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్ప డింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలు గురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించా యని చెబు తూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

## ఉత్తీర్ణత మెరుగు.. నైపుణ్యాల తరుగు

'విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాంబీ పాత్రత్వాత్ ధనమాప్నోతి, ధనాత్ ధర్మం తతః సుఖం అంటే, విద్య వినయాన్ని ఇస్తుంది, వినయంతో వ్యక్తి పాత్రత (యోగ్యత) పొందుతాడు. పాత్రత వలన ధనం వస్తుందిబీ ధనంతో ధర్మం, ధర్మంతో చివరికి సుఖం లభిస్తుంది. ఇంతటి విశిష్టతను కలిగిన విద్య భగవంతుడు మనిషికి ప్రసాదించిన గొప్ప జ్ఞానసంపద. విద్య ఒక దేశ మానవ వనరుల నిర్మాణ సాధనం మాత్రమే కాదు, ఆ దేశ సంస్కృతి, సమాజ నిర్మాణం, ఆర్థిక అభివృద్ధికి ఆధారంగా నిలిచే మూలస్తంభం కూడా. విద్య విద్యార్థులను పట్టభద్రులుగా తయారుచేసే ప్రక్రియ మాత్రమే కాదు, శాస్త్ర జ్ఞానంతోపాటు విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా, నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది పటిష్టమైన దేశనిర్మాణంలో కీలకపాత్రను పోషించే జ్ఞానభాండాగారం కూడా. విద్య పాఠ్యపుస్తకాల పఠనంతో ముగిసే అభ్యాసం మాత్రమే కాదు, ఆలోచనాశక్తిని వికసింపజేసి, జ్ఞానాన్ని ప్రసాదించి, సరైన జీవనమార్గాన్ని ఉపదేశించే గొప్ప మార్గదర్శి. భారతదేశానికి విద్యతో ఉన్న అనుబంధం చారిత్రికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా చాలా అపారమైనది. భారతీయ జ్ఞానసంపద ప్రాచీన కాలంలోనే ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే స్థాయిలో విస్తరించి ఉండేది. అనాదిగా భారతదేశం జ్ఞానభూమి, విద్యాక్షేత్రంగా ప్రఖ్యాతి గాంచింది. 'సర్వేపి విద్యా సర్వత్ర గమ్యం' అనే తత్త్వంతో, విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాక, జీవన మౌలికంగా భావించిన దేశం భారతదేశం. అయితే, కాలక్రమేణ పాలనా విధానాల మార్పులు, సామాజిక పరిణామాలు, ప్రపంచీకరణ వంటి ప్రభావాలతో భారతీయ విద్యా విధానం ఎన్నో రూపాంతరాలు చెందుతూ వస్తున్నది. భారతీయ విద్యా వ్యవస్థకు మూలం గురుకుల పద్ధతి. ఇందులో విద్యార్థి గురువుతో నివసిస్తూ విజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం అనే మూడు మూలస్థంభాలపై విద్యను



ఆచరణాత్మకంగా అభ్యసించేవాడు. వేదాలు, ఉపనిషత్తులు, అర్థశాస్త్రం, ఖగోళశాస్త్రం, వైద్యశాస్త్రం వంటి శాస్త్రాలు బోధించబడేవి. విద్యార్థులు క్రమశిక్షణ, ధ్యానం, సేవ, సత్యం వంటి విలువలతో విద్యను సమగ్రంగా అభ్యసించేవారు. ఇస్లామీయ పాలనలో మదర్సాలు ప్రధాన విద్యా కేంద్రాలుగా మారాయి. వీటిలో అరబిక్, ఫార్సీ భాషలతోపాటు ఇస్లామీయ ధర్మశాస్త్రాలు బోధించబడేవి. సాధారణ ప్రజలు విద్యలో పాల్గొనే అవకాశం తగ్గింది. ఖగోళ శాస్త్రం, వైద్యం, సాహిత్యం, కళల అభివృద్ధి కొనసాగింది. 1835లో మకాలే ప్రవేశపెట్టిన విద్యా విధానం భారతీయ విద్యను ప్రగాఢంగా ప్రభావితంచేసింది. ఉద్యోగాలకే విద్యను లక్ష్యంగా చేస్తూ, పాఠశాలలు, కళాశాలల ద్వారా పరీక్షల ఆధారిత వ్యవస్థ రూపొందించబడినది. జ్ఞానాన్ని మార్కుల రూపంలో అంచనా వేసే ధోరణి మొదలైంది. భారతీయ భాషలు, సంప్రదాయ పాఠ్యాంశాలు మరుగున పడి, ఇంగ్లీష్ మాధ్యమం ప్రాధాన్యతను సంతరించుకున్నది. గురుకులాల స్థానాన్ని పాఠశాలలు, కళాశాలలు ఆక్రమించాయి.స్వాతంత్ర్యానంతరం విద్య అందరికీ సమానంగా అందించాలనే దృష్టితో జాతీయ విద్యా విధానాలు (ఎన్ఇపి) ప్రవేశపెట్టబడ్డాయి. ప్రాథమిక హక్కులపై దృష్టి, స్థానిక భాషల్లో బోధన, నైతిక విలువల ప్రాధాన్యం, సాంకేతిక వినియోగం, వెనకబడిన వర్గాల పిల్లలకు ప్రోత్సాహం వంటి అంశాలు ఇందులో ప్రతిఫలించాయి.

## 24 మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు..

# పాఠశాల ఉపాధ్యాయుడు అరెస్ట్



హిమాచల్ ప్రదేశ్ విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే కీచకుడయ్యాడు. పాఠశాలలోని పలువురు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటన హిమా చల్ ప్రదేశ్ లో వెలుగు చూసింది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులు 'శిక్ష సంవాద్' కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు పాఠశాల ప్రిన్సి పల్‌కు ఫిర్యాదు చేశారు. గణితం బోధిస్తున్న ఉపాధ్యాయుడు తమతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని కంప్లైంట్ ఇచ్చారు. తమను అసభ్యకరంగా తాకాడంటూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును ప్రిన్సిపల్.. విద్యాశాఖ అధికారులు, లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన విద్యాశాఖ ఉన్నతాధికారులు.. సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకున్నారు. అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలు సుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఉపా ధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, దర్యాప్తులో విద్యార్థుల ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## అవయవదానం.. మరో నలుగురికి ప్రాణదానం



హైదరాబాద్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయింది. దీంతో కుటుంబసభ్యులు అవయవదానం చేశారు. జీవన్‌దాన్ వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలనగర్, తిరుమలగిరి రాజుకాలనీకి చెందిన పిల్లి శ్యామ్‌బాబు(51) స్థానిక ంగా పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 21న బైక్‌పై ఇంటికి వెళ్తుండగా స్కిడ్‌అయి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు ఈనెల 22న వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. జీవన్‌దాన్ వైద్యులు అవయవదానంపై శ్యామ్‌బాబు భార్య కాంతకు అవగాహన కల్పించారు. అందుకు ఆమె అంగీకరించడంతో ఆయన శరీరం నుంచి రెండు కిడ్నీలు, రెండు కార్నియాలు సేకరించిన వైద్యులు వాటిని మరో నలుగురికి అమర్చి ప్రాణం పోశారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 103 మంది దాతల నుంచి అవయవాలను సేకరించినట్టు జీవనదాన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ శ్రీభూషణ్‌రాజు తెలిపారు

# గచ్చిబౌలిలో గజం రూ.2.22 లక్షలు



హైదరాబాద్ : గ్రేటర్ పరిధిలో ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో ఆశించిన స్థాయిలో ధరలు పలకలేదు. ఇటీవల కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని ఓ స్థలానికి గజం ధర రూ.2.98 లక్షలు పలికిన సంగతి తెలిసిందే. సోమవారం హౌసింగ్ బోర్డు నిర్వహించిన వేలంలో ఐటీ కారిడార్‌లోని ప్రధాన ప్రాంతమైన గచ్చిబౌలిలో గజం ధర అత్యధికంగా రూ.2.22 లక్షలు పలకగా.. అత్యల్పంగా రూ.1.12 లక్షలు పలికింది. గచ్చిబౌలిలో 4 ప్లాట్లను అమ్మకానికి పెట్టగా, అన్నీ కొనుగోలు చేశారు. అలాగే చింతల్‌లో 10 ప్లాట్లను అమ్మకానికి పెడితే కేవలం 3 ప్లాట్లనే కొనుగోలు చేశారు. చింతల్‌లో హౌసింగ్ బోర్డు అధికారులు గజం ధరను రూ.80 వేలకు నిర్ణయిస్తే వేలంలో అత్యధికంగా రూ.1.14 లక్షలు పలకగా, అత్యల్పంగా రూ.86 వేల ధర పలికింది.ఇక నిజాంపేటలోని అపార్ట్‌మెంట్లలో 413.43 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉన్న 8 ఫ్లాట్లను వేలంలో ఉంచగా, కేవలం 4 ఫ్లాట్లు మాత్రమే కొనుగోలు చేశారు. నిజాంపేటలో ఒక్కో ఫ్లాట్ ధరను హౌసింగ్ బోర్డు అధికారులు రూ.16.55 లక్షలుగా నిర్ణయిస్తే, అత్యధికంగా ఒక ఫ్లాట్‌కు రూ.18.21 లక్షలు పలికింది. అత్యల్పంగా రూ.16.73 లక్షలు పలికిందని తెలిపారు. చింతల్‌లో 10 ఖాళీ స్థలాలకు గాను కేవలం 3 స్థలాలనే కొనుగోలు చేశారు. ప్లాట్లు, ఫ్లాట్ల వేలం ద్వారా మొత్తం రూ.65,01,91,176 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో గచ్చిబౌలిలో 3271 గజాలు, చింతల్‌లో 799 గజాలు, నిజాంపేటలో 4 ఫ్లాట్ల విక్రయించినట్లు వివరించారు. గచ్చిబౌలిలో గజానికి సగటు ధర రూ.1.63 లక్షలు, చింతల్‌లో గజానికి రూ.1.01 లక్షలు వచ్చిందని తెలిపారు. మొత్తం 22 ఆస్తులను వేలం వేయగా.. 11 మాత్రమే కొనుగోలు చేశారు.

## వెలగని వీధి దీపాలు.. బస్తీలు, కాలనీలలో కమ్ముకున్న చీకట్లు



హిమాయత్ నగర్, జూన్ 24 : వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేక పలు ప్రాంతాల్లో సమస్య జటిలమై వీధుల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయి. నిర్వహణను విస్మరించడంతో కొన్ని చోట్ల రోజంతా వెలుగుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళ చీకట్లు నెలకొంటున్నాయి. బస్తీలు, కాలనీలు అంధకారం నెలకొనడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం లక్షల రూపాయాలు ఖర్చు చేస్తున్న వెలుగులు పంచకపోవడంతో రాత్రివేళ్లలో భయంతో వాహనదారులు రాకపోకలు సాగిసున్నారు. కొన్ని నెలలుగా సమస్య నెలకొన్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలో దాదాపు 800కు పైగా వీధి దీపాలు ఉండగా వాటిలో కొన్ని మాత్రమే వెలుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటిలో కొన్ని వీధి దీపాలు టైమర్ల సహాయంతో ఆటోమెటిక్‌గా వెలగడం, ఆఫ్ అవుతుండగా మిగిలిన వాటిన్నింటినీ మ్యాన్‌వల్ గానే నిర్వహిస్తున్నారు. నారాయణగూడ, హైదర్‌గూడ, హిమాయత్ నగర్, చంద్రానగర్, కింగ్ కోఠి, ముత్యాల్ బాగ్ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగకపోవడంతో కారు చీకట్లు అలుముకున్నాయి. రాత్రి సమయంలో చీకటిగా ఉండటం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. వీధి దీపాలు వెలుగడం లేదనే విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కింది స్థాయి సిబ్బందిని ముందుకు నడిపించడంలో విఫలమవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజా ప్రతినిధులు బాధ్యతారాహిత్యం వల్ల డివిజన్‌లో వీధి దీపాల సమస్య నెలల తరబడి కొనసాగు తుంద ని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం బస్తీలు, కాలనీల్లో పర్యటించి వీధి దీపాల పరిస్థితిని పరిశీలించి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకుని పరిష్కరిస్తాం. ఇప్పటికే తమ తమ దృష్టికి వచ్చిన ప్రాంతాలలో మరమ్మతు లు చేయించి సమస్య ను పరిష్కరిస్తున్నాం. పాత వాటికి మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో పాత వాటిని తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని జీహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్స్ ఏఈ సౌమ్య పేర్కొన్నారు.

# కాంగ్రెస్ రైతు పండగ సంబరాలు ఎందుకోసం

## రైతు భరోసా నాలుగు విడతలు ఎగ్గొట్టినందుకా? : నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ : కాంగ్రెస్ రైతు పండుగ సంబురాలపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ రైతు పండగ సంబరాలు ఎందుకోసం? రైతు భరోసా నాలుగు విడతలు ఎగ్గొట్టినందుకా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తాం.. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించి.. అది కూడా ఇవ్వనందుకా? అని నిలదీశారు.రూ.2 లక్షలు రుణమాఫీ అని చెప్పి అరకొర చేసి ఎగ్గొట్టినందుకా? ఏ కారణం చేత రైతు మరణించినా ఆ కుటుంబానికి ధీమాగా ఉండాలని రూ.5 లక్షల సాయం అందించే రైతుబీమా రాకుండా చేసినందుకా? ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు 550 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా? వానాకాలం పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ బకాయిలు ఎగ్గొట్టినందుకా? యాసంగి పంటకు క్వింటాలుకు రూ.500 అసలు బోనస్ ఇవ్వనందుకా? కల్లాలకు వచ్చిన ధాన్యం నెలల తరబడి కొనకుండా కండ్ల ముందు అకాల వర్షాల పాలయ్యేలా చేసి కన్నీళ్లు పెట్టించినందుకా? కల్లాల్లో ధాన్యం ఉండగానే వాటిని కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఎత్తేసినందుకా? పదేళ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసం నింపుకుని ఆత్మస్థైర్యంతో ఉన్న రైతులను కేవలం 18 నెలల పాలనతో నిండా ముంచి, వ్యవసాయం నడ్డి విరిచినందుకా? అని ప్రశ్నించారు.లగచర్ల రైతులను జైలుకు పంపినందుకా? పెద్ద ధన్వాడ రైతులకు బేడీలు వేసినందుకా? ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ లాగా ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారా? కోటి 50 లక్షల ఎకరాలకు నాలుగు విడతల్లో ఎకరాకు రూ.30 వేల చొప్పున ఈ ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టింది. నాలుగు విడతలుగా ఎగ్గొట్టిన రైతు భరోసా స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు అన్న భయంతో అయినా రైతు భరోసా వేస్తున్నారని.. సచ్చినోని పెళ్లికి వచ్చిందే కట్నం అని రైతులు సరిపెట్టుకుంటున్నారు తప్ప సంబరాలు చేసుకోవడం లేదు. నాలుగు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండగ పేరుతో సంబరాలు చేయాలి అనడాన్ని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు

# రాజకీయాలకతీతంగా బోనాలు చేసుకుందాం.. పొన్నం పిలుపు




నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయం లోపల కేబుల్ వైర్లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసిపోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండు సార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి , ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో దారుణం.. కన్న కూతురుపై



హైదరాబాద్, జూన్ 24: మానవసంబంధాలు ఎటు పోతున్నాయో తెలియడం లేదు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురి పట్ల ఓ తండ్రి ప్రవర్తించిన తీరు చూస్తుంటే అసలు బంధాలు బతికున్నాయా అని అనిపిస్తుంది. ఆడబిడ్డలకు తండ్రి అంటే వల్లమాలిన ప్రేమ. ఒకప్పుడు ఇంటి యజమానితో ఎంతో భయం, బాధ్యతతో ఉండేవారు. కానీ ఇప్పటి తండ్రులు పిల్లలతో స్నేహంగా ఉంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు. ఎన్ని కష్టాలొచ్చినా తనలోనే దాచుకుని.. తమ కన్న బిడ్డలకు మాత్రం ఏ కష్టం రానీయకుండా చూసుకుంటున్నారు తండ్రులు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే వ్యక్తి గురించి తెలిస్తే.. తండ్రంటేనే ఆడపిల్లలు భయపడిపోతారేమో. కన్న బిడ్డను రక్షించాల్సిన తండ్రే భక్షకుడిగా మారాడు. కామాంధుల చెర నుంచి కాపాడాల్సిన ఆ తండ్రి.. బిడ్డకు అంతులేని దు:ఖాన్ని మిగిల్చాడు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం.హైదరాబాద్‌లోని బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో అమానుష ఘటన చోటు చేసుకుంది. తన రక్తం పంచుకుని పుట్టిన కన్న బిడ్డనే చెరబట్టాలని ప్రయత్నించాడు ఓ తండ్రి. మద్యం ఎలాంటి వారిని ఎలా మారుస్తుందో అందరికీ తెలిసిందే. మద్యం సేవిస్తే ఎదుట ఉంది భార్యో, కూతురో కూడా తెలియకుండా విచక్షణ మరిచి ప్రవర్తించాడు ఓ తండ్రి. స్థానికంగా ఉంటున్న నాగరాజు తాగుడుకు బానిసయ్యాడు. ఇంటిని పోషించకపోవడంతో పాటు సంపాదిస్తున్న భార్యను కూడా చిత్రహింసలకు గురిచేసేవాడు. అంతటితో ఆగకుండా కన్న కూతురిపట్ల కూడా దారుణంగా ప్రవర్తించాడుమద్యం మత్తులో కూతురి శరీర భాగాలు తాకి వేధింపులకు గురిచేశాడు నాగరాజు. భయపడిపోయిన కూతురు పెద్దగా కేకలు వేయడంతో వెంటనే అక్కడకు చేరుకున్న తల్లి.. నాగరాజు బారి నుంచి కుమార్తెను రక్షించుకుంది. ఆపై పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఈ దారుణ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. మద్యం తాగి తరచూ తనపై, తన బిడ్డపై విచక్షణారహితంగా దాడి చేస్తాడని భార్య ఫిర్యాదు చేసింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కన్న బిడ్డపై తండ్రే ఇలాంటి దారుణానికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనం రేపింది.

## బీజేపీ నేతల ఆరోపణ.. అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదు

- అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు



హైదరాబాద్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో అధికారులు ప్రొటోకాల్‌కు తిలోదకాలు ఇస్తున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్‌ఆరోపించారు. ప్రజాప్రతినిధులను ప్రక్కన పెట్టి అధికార పార్టీకి చెందిన నాయకుల సహకారంతో ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి ప్రాంతాల్లో కేవలం పార్టీ పదవులతో అధికారులను మచ్చిక చేసుకుంటూ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో అధికారులు ప్రొటోకాల్ పాటించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్‌రెడ్డి, చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఒకే అధికారితో ప్రజావాణి నిర్వహణనిజాంపేట్ కార్పొరేషన్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఉన్నతాధికారులు లేకుండా కేవలం ఒక వార్డు ఆఫీసర్‌తో కార్యక్రమం నిర్వహించారు. దీనిపై ఆకుల సతీష్ మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్, అధికారుల సమక్షంలో ఫిర్యాదులు తీసుకొని పరిష్కరించే విధంగా నిబంధనలు ఉన్నా యని, అయితే కమిషనర్ నిర్లక్ష్యం కారణంగా ఒక వార్డు అధికారితో ప్రజావాణి నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు.దీనిపై కమిషనర్ జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# అసత్యపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి.. ఆంధ్రా నాయకుల చేతుల్లో తెలంగాణ హక్కులు : బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, జూన్ 24 : రాష్ట్రంలో ఆంధ్రా నాయకుల పెత్తనం నడుస్తుందని, తెలంగాణ నీళ్లను దోచుకునే కుట్రలు జరుగుతున్నయని దాంతో రాష్ట్రానికి, ప్రజలకు తీరని అన్యాయం జరగబోతుందని ప్రభుత్వం మొద్దునిద్ర వీడి కుట్రలను అడ్డుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం నియోజకవర్గ పరిధిలోని 40మంది లబ్దిదారులకు కేసీఆర్ సహకారంతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ హక్కులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రా నాయకుల చేతుల్లో పెడుతుందని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమైక్య పాలనలా రేవంత్‌రెడ్డి పరిపాలన ఉందన్నారు. ఎంతో శ్రమించి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు పేరిట పబ్బం గడుపుతూ ఆంధ్రా నాయకులకు వత్తాసు పలుకుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు.అబద్దపు అసత్యపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేస్తున్నరని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గాలికొదిలేసి ప్రజలకు నష్టం చేకూర్చుతున్నరన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా గరిష్ట మొత్తాన్ని మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా కోతలు విధిస్తూ నిరుపేదల పొట్ట కొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు రామచంద్రం, కనకయ్య, రవీందర్, స్వామిచారి తదితరులు పాల్గొన్నారు.

## పంత్‌ను తప్పుపట్టిన ఐసీసీ.. అతని ఖాతాలోకి ఓ డీమెరిట్ పాయింట్



లీడ్స్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మూడవ రోజు రిషబ్ పంత్ అంపైర్లతో అనుచి తంగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ అతనిపై చర్యలు తీసుకున్నది. అంపైర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా.. అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలిం చింది. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలతో చెలరేగిన పంత్.. ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో సరైన రీతిలో ప్రవర్తించలేదని ఐసీసీ తెలిపింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ పేర్కొ న్నది. అంతర్జాతీయ మ్యాచుల్లో అంపైర్ల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండకపోవడాన్ని లెవల్ 1 అఫెన్స్‌గా చూస్తారు. ప్రవర్తనా నియమా వళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘించినట్లు ఐసీసీ చెప్పింది. క్రమశిక్షణా చర్యల కింద పంత్‌కు ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. గడిచిన 24 నెలల్లో అతను తొలిసారి క్రమశిక్షణా కోడ్‌ను ఉల్లంఘించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 61వ ఓవర్‌లో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బంతి కండీషన్‌పై ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పంత్ చర్చించాడు. బాల్‌ను మార్చేందుకు అంపైర్లు నిరాకరించడంతో రిషబ్ పంత్ ఆగ్రహంతో తన చేతుల్లో ఉన్న బంతిని నేలకు కొట్టేశాడు. తప్పును ఒప్పుకొన్ని పంత్.. ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ విధించిన ఆంక్షలను ఆమోదించాడు.

# సెంచరీలు ఊరికే రావు.. కేఎల్ రాహుల్ కష్టం చూస్తే మెచ్చుకోకుండా ఉండలేరు!




టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫార్మాట్లకు అతీతంగా రాణిస్తున్నాడు. టీ20, వన్డే, టెస్టులు.. ఇలా ఫార్మాట్ ఏదైనా సరే బరిలోకి దిగితే పరుగుల వర్షం కురిపి ంచాల్సిందే అనేలా అతడి బ్యాటింగ్ సాగుతో ంది. ఈ ఏడాది ఆరంభంలో చాంపియన్స్ ట్రోఫీలో అదరగొట్టిన రాహుల్.. ఆ తర్వాత ఐపీఎల్‌లో అదే ఫామ్‌ను కొనసాగించాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లోనూ దుమ్మురేపుతున్నాడు. లీడ్స్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 137 పరుగులతో భారత బ్యాటిం గ్‌ను ముందుండి నడిపించాడు. అతడి సెంచ రీకి అంతా ఇంప్రెస్ అవుతున్నారు. వాటే బ్యాటింగ్ అంటూ మెచ్చుకుంటున్నారు. పంత్‌తో కలసి..సెంచరీ బాదిన రాహుల్.. వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ (118)తో కలసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. వీళ్లిద్దరూ రాణించడం వల్లే 364 పరు గులు చేయగలిగింది భారత్. దీంతో రాహు ల్‌ను అంతా పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని లోటు కనపడ కుండా చేస్తున్నాడని, అతడి బ్యాటింగ్ అద్భు తమని ప్రశంసిస్తున్నారు. ఈ జోరు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నారు. ఈ తరుణంలో కేఎల్ ప్రాక్టీస్ వీడియో ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తోంది. మ్యాచ్‌కు వెళ్లే ముందు సన్నాహకాల్లో రాహుల్ పడిన కష్టాన్ని ఇందులో చూడొచ్చు. ఇలాగే సాగిపో. .ఎక్సర్‌సైజులు చేస్తూ, పరిగెత్తుతూ, బ్యాటింగ్ సాధన చేస్తూ మ్యాచ్‌కు ముందు రాహుల్ చేసిన ప్రాక్టీస్ తాలూకు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీన్ని చూసిన నెటిజన్స్.. సెంచరీలు ఊరికే రావు, వాటి వెనుక కఠోర శ్రమ దాగి ఉంటుందని అంటున్నారు. ఫిట్‌నెస్, బ్యాటింగ్ టెక్నిక్స్‌పై కష్టపడ్డాడు కాబట్టే రాహుల్ ఇంతలా సక్సెస్ అవుతున్నాడని.. అతడి శ్రమే అతడ్ని ఈ స్థాయికి చేర్చిందని చెబుతున్నారు. ఇలాగే ఆడుతూ పోతే మరికొన్నేళ్లలో రాహుల్ దిగ్గజ స్థాయిని అందుకోవడం ఖాయమని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# రింకూ సింగ్ పెళ్లి వాయిదా




**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ రింగూ సింగ్.. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్.. ఇటీవల నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ ఇద్దరి పెళ్లి నవంబర్ 19వ తేదీన జరగాల్సి ఉంది. కానీ ఆ పెళ్లి వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఇటీవల లక్నోలో చాలా గ్రాండ్‌గా ఎంగేజ్మెంట్ సెర్మనీ జరిగింది. ఆ వేడుకకు మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, నటి జయా బచ్చన్, భువనేశ్వర్ హాజరయ్యారు.ఓ హిందీ పత్రిక ప్రకారం.. నవంబర్‌లో క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉన్న కారణంగా.. రింకూ తన పెళ్లిని వాయిదవేసుకున్నట్లు తెలుస్తోంది. ఇరువురికి చెందిన కుటుంబాలు ఆ వాయిదాకు అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రింకూ, సరోజ్ పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయి. తుది తేదీని త్వరలో ప్రకటించనున్నారు. పెళ్లి కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను తొలుత బుక్ చేసుకున్నారు. కానీ క్రికెట్ కమిట్‌మెంట్ వల్ల ఆ పెళ్లి వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. ఆ హోటల్‌ను ఇప్పుడ ఫిబ్రవరి చివరినాటికి బుక్ చేసుకున్నారు. జూన్ 8వ తేదీన ఇద్దరి మధ్య రింగ్ సెర్మనీ జరిగింది.టీ20 స్పెషలిస్టు రింకూ.. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఆడుతాడు. ప్రియా సరోజ్ .. ఎస్పీ టికెట్‌పై మచిలీషహర్ నుంచి గెలుపొందారు.

# ముంబైకి పృథ్వీషా వీడ్కోలు




ముంబై: దేశవాళీ రంజీ దిగ్గజం ముంబై జట్టుకు స్టార్ క్రికెటర్ పృథ్వీషా గుడ్‌బై చెప్పాడు. గత కొంతకాలంగా ఫామ్‌లేమితో పాటు అనవసర వివాదాలతో వార్తల్లోకెక్కిన షా.. తాను ఇంతకాలం ప్రాతినిధ్యం వహించిన ముంబై జట్టును వీడాడు. రానున్న దేశవాళీ సీజన్‌లో కొత్త జట్టుకు ఆడేందుకు సిద్ధమైన ఈ 25 ఏండ్ల యువ క్రికెటర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌వోసీ) కోసం తాజాగా దరఖాస్తు చేసుకోగా.. ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) అందుకు అంగీకారం తెలిపింది. ఎంసీఏ సెక్రటరీ అభయ్ స్పందిస్తూ.. 'షా అద్భుత నైపుణ్యం గల క్రికెటర్. మేం అతడి నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం.భవిష్యత్‌లో అతడు మరింత విజయవంతమవ్వాలి' అని తెలిపాడు. ఈ క్రమంలో షా.. ఎమ్‌సీఏకు రాసిన లేఖలో స్పందిస్తూ 'ఇన్నాళ్లు ముంబైకి ఆడటం చాలా గర్వంగా ఉంది. దిగ్గజ క్రికెటర్లతో ఆడుతూ ఎంతో అనుభవం గడించాను. కెరీర్‌లో కీలకమైన తరుణంలో మరో స్టేట్ అసోసియేషన్‌కు ఆడబోతున్నాను. ఇది నా కెరీర్ ఎదుగుదలకు దోహదం చేస్తుందన్న నమ్మకముంది' అని పేర్కొన్నాడు. పృథ్వీ వచ్చే సీజన్ నుంచి మహారాష్ట్రకు ఆడనున్నట్టు సమాచారం.

# మాజీ స్పిన్నర్ దిలీప్ దోషి కన్నుమూత



**ముంబై:** టీమిండియా మాజీ క్రికెటర్, ఆఫ్ స్పిన్నర్ దిలీప్ దోషి కన్నుమూశారు. ఆయన వయసు 77 ఏళ్లు. లండన్‌లో ఆయన గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. కొన్ని దశాబ్దాల నుంచి ఆయన లండన్‌లోనే నివాసం ఉంటున్నారు. టీమిండియా తరపున 33 టెస్టులు ఆడిన దిలీప్.. 114 వికెట్లు తీసుకున్నాడు. అయిదేసి వికెట్లు అతను ఆరు సార్లు తీసుకున్నాడు. 15 వన్డేల్లో అతను 22 వికెట్లు తీసుకున్నాడు. సౌరాష్ట్ర, బెంగాల్, వార్‌విక్‌షైర్, నాటింగ్‌హామ్‌షైర్‌కు అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాడు. 1970 దశకంలో ఉన్న మేటి స్పిన్నర్ల దారిలో దిలీప్ దోషి ముందుకు సాగాడు. అతను 32 ఏళ్ల వయసులో టెస్టు అరంగేట్రం చేశాడు. నాటింగ్‌హామ్‌షైర్‌లో లెజండరీ గ్యారీఫీల్డ్ సోబర్స్‌తో కలిసి ఆడేవాడు. 1980 దశకంలో అతను స్వల్ప సమయంలోనే క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. ఆ దశలో ఇండియన్ క్రికెట్ నడుస్తున్న తీరును ఆయన ఇష్టపడలేదు. స్పిన్ పంచ్ పేరుతో ఆటోబయోగ్రఫీ బుక్ రాశాడతను. దాంట్లో క్రికెట్ అనుభవాల గురించి చెప్పాడు.

## జీ-15 గ్రేడ్ మాకొద్దు.. సింగరేణి బొగ్గును తిరస్కరిస్తున్న థర్మల్ ప్లాంట్లు




హైదరాబాద్, : సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న జీ-15 గ్రేడ్ బొగ్గును థర్మల్ ప్లాంట్లు తిరస్కరిస్తున్నాయి. ఈ బొగ్గు మాకొద్దు బాబోయ్ అంటున్నాయి. జీ-14 గ్రేడ్ బొగ్గుదీ ఇదే పరిస్థితి. బొగ్గు గ్రాస్ క్యాలరిఫిక్ విలువ 2,800-3,100 మధ్య ఉంటే జీ-15 గ్రేడ్‌గా, 3,100- 3,400గా ఉంటే జీ-14 గ్రేడ్‌గా పరిగణిస్తారు. ఈ తరహా బొగ్గు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉత్పత్తి అవుతున్నది. సత్తుపల్లిలోని జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, ఇల్లందులోని జేకే ఓసీ, సీఎస్పీ, కొత్తగూడెం, మణుగూరుల్లో ఈ రెండు గ్రేడ్ల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. రోజుకు సింగరేణి 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుండగా, 20 శాతం బొగ్గు ఈ రెండు గ్రేడ్లదే. అయితే తక్కువ నాణ్యతగల ఈ బొగ్గును థర్మల్ ప్లాంట్లు సరఫరా చేయవద్దంటున్నాయి. బొగ్గు సరఫరా నిలిపివేత.సింగరేణి బొగ్గును ఎక్కువగా థర్మల్ పాంట్లు వినియోగిస్తుంటాయి. బొగ్గు సరఫరాకు సింగరేణి పలు సంస్థలతో ఒప్పందాలు కుదర్చుకున్నది. థర్మల్ ప్లాంట్లతో ఏదైతే గ్రేడ్ బొగ్గును సరఫరా చేస్తామని ఒప్పందం జరుగుతుందో.. అదే గ్రేడ్ బొగ్గును సరఫరా చేయాలి. ఇలా చేయలేని పక్షంలో థర్మల్ ప్లాంట్లకు సింగరేణి నష్టపరిహారం కూడా చెల్లించాలి. కాగా, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, థర్మల్ ప్లాంట్లు తిరస్కరణల మధ్య ఈ రెండు గ్రేడ్ల బొగ్గు సరఫరాను సింగరేణి నిలిపివేసింది. అయితే ఈ రెండు గ్రేడ్ల బొగ్గును జీ-5, జీ-6 గ్రేడ్ల బొగ్గులో మిక్సింగ్ చేస్తున్నారు. దీని ద్వారా బొగ్గు నాణ్యతను మెరుగుపరుస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

# అక్రమ్‌కు స్వర్ణం.. తెలంగాణ షూటింగ్ టోర్నీ



**హైదరాబాద్,** ఆట ప్రతినిధి: గచ్చిబౌలి సాట్స్ షూటింగ్ రేంజ్ వేదికగా జరుగుతున్న 11వ తెలంగాణ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో మహమ్మద్ అక్రమ్ పసిడి పతకంతో మెరిశాడు. సోమవారం జరిగిన పురుషుల వ్యక్తిగత క్లే పీజియన్ ట్రాప్ షూటింగ్ ఫైనల్లో అక్రమ్(39) అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సొంతం చేసుకున్నాడు.ఇదే విభాగంలో కయ్‌మార్జ్(38), జోహైర్ హసన్(38) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. క్లే పీజియన్ ట్రాప్ షూటింగ్(ఎస్-19)లో అహ్మద్ ముక్తారుద్దీన్(40) స్వర్ణం సాధించాడు. ముజాహిద్ అలీఖాన్(40) పసిడి కైవసం చేసుకోగా, ఫజల్(40), చేతన్‌రెడ్డి(35) రజత, కాంస్యాలు ఖాతాలో వేసుకున్నారు.

# చివరి గంటలో అమ్మకాలు.. ఆరంభ లాభాలు




పశ్చిమాసియాలోని ఉద్రిక్తతలు చల్లారడంతో స్టాక్ మార్కెట్లు ఉదయం సానుకూలంగా కదలాడాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన వెలువడడంతో క్రూడ్ ఆయిల్ ధరలు కూడా దిగివచ్చాయి. ఈ సానుకూల సంకేతాల నడుమ ఉదయం దేశీయ సూచీలు భారీ లాభాలను ఆర్జించాయి. అయితే ఇరాన్ కాల్పుల నిబంధనలను ఉల్లంఘి ంచిందని ఇజ్రాయెల్ ప్రకటించడం మదుపర్లలో భయాందోళనలకు కారణమైంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ ఆరంభ లాభాలను కోల్పోయాయి. స్వల్ప లాభాలతో రోజును ముగించాయి (%దీబంఱఅవం చీవఒం)సోమ వారం ముగింపు (81, 896)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు 1100 పాయింట్లు లాభపడి 83, 018 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత సెన్సెక్స్ లాభాలను కోల్పోయింది. చివర్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. చివరకు సెన్సెక్స్ 158 పాయింట్ల లాభంతో 82, 055 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 72 పాయింట్ లాభంతో 25, 044 వద్ద రోజును ముగించింది. మళ్లీ 25 వేల మార్క్‌ను అందుకుంది. సెన్సెక్స్‌లో టిటాగర్ రైల్వే, వోడాఫోన్ ఐడియా, డెలివరీ, ఎల్‌టీ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కేపీఐటీ టెక్నాలజీస్, ఆయిల్ ఇండియా, భారత్ డైనమిక్స్, ఓఎన్‌జీసీ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 415 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 402 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.97గా ఉం

## భారత్‌కు ఏడు పతకాలు.. సీషెల్స్ నేషనల్ డే బాక్సింగ్ డే టోర్నీ



మాహె(సీషెల్స్): సీషెల్స్ నేషనల్ డే బాక్సింగ్ డే టోర్నీలో భారత బాక్సర్లు దుమ్మురేపారు. టోర్నీలో మూడు స్వర్ణాలు సహా మూడు రజతాలు, కాంస్యంతో అగ్రస్థానంలో నిలిచారు. సోమవారం జరిగిన వేర్వేరు బౌట్లలో హిమాంశు శర్మ(50కి) ప్రత్యర్థిపై వాకోవర్‌తో పసిడి గెలుచుకోగా, అశిష్(55కి) 4-1 తేడాతో స్వర్ణం సొంతం చేసుకున్నాడు. 90ంకిలోల విభాగంలో గౌరవ్ చౌహాన్ 3-2తో పసిడి ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఫైనల్లో ప్రత్యర్థుల చేతిలో ఓటములతో అన్మోల్(60కి),

## డ్రగ్స్ కేసు.. నటుడు శ్రీరామ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

డ్రగ్స్ కేసు (లో తమిళ నటుడు శ్రీరామ్ అరెస్టైన విషయం తెలిసిందే. చెన్నై పోలీసులు నటుడిని నిన్న అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తొమ్మిది గంటలపాటూ విచారించారు. అతడి రక్త నమూనాలను వైద్య పరీక్షల కోసం పంపారు. అనంతరం శ్రీరామ్‌ని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. 14 రోజు లు జ్యుడీషియల్ కస్టడీ (%యబఒఅఎఖుశ్రీ ఎబం-శీఎఎ%) విధించారు. జులై 7 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధిస్తున్నట్లు మెజిస్ట్రేట్ తెలిపారు. అనంతరం పోలీసులు అతడిని కస్టడీకి తరలించారు. మాజీ ఏఐడీఎంకే నేత ప్రసాద్ నుంచి డ్రగ్స్ కొన్నట్లు ఆరోపణలు రావడంతో శ్రీరామ్‌తోపాటు మరో ఇద్దరిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు నుంగంబాక్కం పోలీస్‌స్టేషన్‌కి తరలించి దాదాపు తొమ్మిది గంటల పాటూ అనేక కోణాల్లో విచారించారు. విచారణ అనంతరం శ్రీరామ్ మాదకద్రవ్యాలను కొనుగోలు చేసి ఉపయోగించాడని, సరఫరాదారులతో సంబంధాలు కొనసాగించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈ కేసులో నటుడు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. శ్రీరామ్ అసలు పేరు శ్రీకాంత్ కాగా, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వ్యక్తి. సినిమాలపై ఇష్టంతో చెన్నైకి వెళ్లాడు. తన పేరును శ్రీరాంగా మార్చుకున్నాడు. తమిళ చిత్రం రోజా ౽దాదాపు తొమ్మిది గంటల అనేక౯ాటంతో హీరోగా ఎంట్రీ ఇవ్వగా, ఈ చిత్రం తెలుగులో రోజా పూలు పేరుతో విడుదలైంది. 'ఒకరికి ఒకరు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గర అయ్యారు. ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఒకరికి ఒకరు తదితర చిత్రాలతో తెలుగువారికి దగ్గరయ్యారు. ఈ మధ్య 'హరికథ' అనే వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఇప్పుడు శ్రీరామ్ అరెస్ట్ సినీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.



## సెన్సార్ బోర్డు అభ్యంతరం.. అనుపమ పరమేశ్వరన్ సినిమా విడుదలకు బ్రేక్

మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి స్టేట్ ఆఫ్ కేరళ' ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్టైనమెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారుఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి. ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసుకోవడం చాలా కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.



## కన్నప్ప హీరోయిన్ కి ఏమైంది అడ్రస్ లేదుగా



మంచు విష్ణు ప్రధాన పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన్న చిత్రం 'కన్నప్ప'డ్రీమ్ ప్రాజెక్టుగా ఈనెల 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. పరమ శివుని భక్తుడైన కన్నప్ప జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో మంచు విష్ణు టైటిల్ రోల్ పోషించగా, మోహన్ బాబు, ప్రభాస్, శరత్‌కుమార్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్ వంటి అగ్రతారలు కీలక పాత్రల్లో నటించారు. అయితే ఈ సినిమా విడుదల దగ్గర పడుతున్న కొద్ది మేకర్స్ ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచారు. ఇప్పటికే అమెరికా, కర్ణాటక, కేరళ, తమిళనాడుల్లోప్రత్యేక ఈవెంట్లు సైతం నిర్వహించి సినిమాపై హైప్ క్రియేట్ చేశారు. ఇదిలాఉంటే.. ఈ సినిమా ప్రారంభంలోనే అప్పటివరకు కథానాయికగా ఉన్న నుపుర్ సనన్ సినిమా నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత తమిళ బ్యూటీ ప్రీతి ముకుందన్ )ను ఆ స్థానంలోకి వచ్చి చేరడం సినిమా పూర్తి చేయడం చకచకా జరిగిపోయాయి. ఆపై ఈ ముద్దుగుమ్మపై చిత్రీకరించిన పాటలు, సన్నివేశాలను కాలక్రమంలో మేకర్స్ రిలీజ్ చేస్తూ సినిమా జనాల నోళ్లల్లో నానేలా చేశారు. అయితే ఈ సినిమా విడుదల నేపథ్యంలో సినిమా టీం అంతా ప్రమోషన్ కార్యక్రమాల్లో బిజీగా గడుపుతుండగా వాటిల్లో ఎక్కడా ఈ ముద్దుగుమ్మ కనిపించక పోవడంపై తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. కేరళలో జరిగిన ప్రొగ్రాంలో మోహన్ లాల్, కన్నడ నాట శివ రాజ్‌కుమార్ వంటి మహా నటులు ఈ మూవీ ఈవెంట్‌లలో పాల్గొనగా హీరోయిన్ అక్కడా కూడా దర్శనమివ్వలేదు. అప్పుడెప్పుడో ఏడాది క్రితం సినిమా టీజర్ ఈవెంట్‌లో కనిపించిన ఈ చిన్నది మళ్లీ ఈ చిత్రం విషయమై ఇప్పటివరకు కనిపించింది లేదు. అఖరుకు.. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మెయిన్ ఈవెంట్‌లోనూ ప్రీతి కనిపించకపోవడం ఇప్పుడు చర్చనీయాశం అవుతుంది. కన్నప్ప సినిమాలో తిన్నడు ప్రేయసిగా, భార్యగా కీలక పాత్ర పోషించిన నటి ఈవెంట్లలో ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్న తలెత్తుతుంది. అంతేకాదు ఇప్పటికే సినిమాలో విష్ణు, ప్రీతి ముకుందన్‌లపై చిత్రీకరించిన పాట బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. అంతేకాదు అందులో హీరోయిన్‌కు వేసిన బట్టలు, పాట చిత్రీకరించిన విధానం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ సినిమాలో ఇంత రొమాంటిక్ సాంగ్ ఏంటనే కామెంట్లు వచ్చాయి. ఇది అసలు భక్తి చిత్రమా లేక రక్తి మూవీనా అనే వరకు వెళ్లింది. కాగా ఇటీవల విడుదల చేసిన మేకింగ్ వీడియోలోనూ ప్రధానంగా హీరోయిన్ ప్రీతి నటించిన యుద్ధం, ఎమోషనల్, రొమాంటిక్ సన్నివేశాలే అధికంగా చూపించడం విశేషంఅలాంటిది పాన్ ఇండియాగా విడుదలవుతున్న ఇంత పెద్ద సినిమాలో కీ రోల్ చేసిన నటి ఇపుడు ఎక్కడా కనిపించక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌కు చిన్న క్యారెక్టర్ చేసిన సీనియర్ నటి మధుబాల రాగా హీరోయిన్ ఎందుకు రాలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మూవీ యూనిట్ ప్రీతి (ల లెక్కలోకి తీసుకోలేదా, ఈవెంట్లకు పిలవడం మరిచారా, కావాలనే దూరం పెట్టారా లేక తనే రానందా అనే ప్రశ్నలు చిత్ర బృందానికి ఎదురౌతున్నాయి. ఈవెంట్‌లో సైతం ప్రీతి గరించి, ఆమె పాత్ర, నటన గురించి మాట్లాడినట్లుగా కూడా లేదు. అఖరకు బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ సైతం కన్నప్ప టీంతో కలిసి ఇంటర్వ్యూలు ఇచ్చి సినిమా ప్రచారంలో పాల్గొంటు తన వంతు సాయం అందించారు. అలాంటిది కన్నప్ప సినిమాలో మెయిన్ పిల్లర్లలో ఒకరైన హీరోయిన్ ఎందుకు ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా కనిపించడం లేదని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సినిమా విడుదలకు మరొ నాలుగు రోజులే సమయం ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా ప్రీతి ముకుందన్ మీడియా ముందుకు వస్తుందేమోనని బావిస్తున్నారు.

## 'గేమ్ ఛేంజర్' నా కెరీర్‌లోనే పెద్ద గుణపాఠం : దిల్ రాజు



అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం తమ్ముడు. నితిన్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రానికి వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి లయ కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం జూలై 04న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నిర్మాత దిల్ రాజు. అయితే ఒక ఇంటర్వ్యూలో మాటాడుతూ.. ఆయన నిర్మాణంలో వచ్చి డిజాస్టార్ అందుకున్న రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'గేమ్ ఛేంజర్' తన కెరీర్‌లో ఒక "తప్పుడు నిర్ణయం" అని దిల్ రాజు అంగీకరించారు. శంకర్ లాంటి పెద్ద దర్శకులతో పనిచేయడం ఇదే తన మొదటి అనుభవం అని.. ఇది తనకు ఒక పెద్ద గుణపాఠం అని ఆయన పేర్కొన్నారు. పెద్ద సినిమాలు, పెద్ద దర్శకులతో చేసినప్పుడు 100 శాతం సమస్యలు వస్తాయి. ఇది దిల్ రాజుకే కాదు, అందరికీ ఎదురయ్యే సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. దర్శకుడు శంకర్ విషయంలో తన ప్రమేయం లేకుండానే చాలా పనులు జరిగిపోయాయని, సినిమా మేకింగ్ తన నియంత్రణలో లేదని పరోక్షంగా సూచించారు. 'గేమ్ ఛేంజర్' సినిమా తొలి కట్ నాలుగున్నర గంటలకు పైగా వచ్చిందని, ఎడిటర్ కూడా ఈ విషయాన్ని చెప్పారని దిల్ రాజు అంగీకరించారు. పెద్ద డైరెక్టర్లతో పని చేస్తున్నప్పుడు ఎక్కువగా జోక్యం చేసుకోలేమని, కానీ తప్పు జరిగినప్పుడు నిర్మాతగా దాన్ని ఆపాల్సిన బాధ్యత తనదేనని, ఆ విషయంలో తాను విఫలమయ్యానని ఒప్పుకున్నారు. 'గేమ్ ఛేంజర్' వంటి భారీ ప్రాజెక్టుకు అసలు గ్రీన్ లైట్ ఇచ్చి ఉండకూడదని, ఇది తన పొరపాటేనని దిల్ రాజు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. సినిమాను చివరి నిమిషం వరకు తాను చూడలేదన్న వార్తలను ఖండిస్తూ, తాను ముందే సినిమా చూశానని స్పష్టం చేశారు. మొత్తం మీద, 'గేమ్ ఛేంజర్' పరాజయం పట్ల దిల్ రాజు నిరాశను వ్యక్తం చేస్తూ, కొన్ని విషయాలలో తన నియంత్రణ లేకపోవడమే ఈ పరిస్థితికి దారితీసిందని పేర్కొన్నారు. పెద్ద దర్శకులతో సినిమా తీసేటప్పుడు ముందే స్పష్టమైన నిబంధనలతో కాంట్రాక్ట్ చేసుకోవాలని, తాను అలా చేయకపోవడం ఒక పొరపాటని ఆయన అభిప్రాయపడ్డారు.

## మీనా కుమారి బయోపిక్‌లో కియారా అద్వాణీ



బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరో బయెపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్' గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనా కుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబాన్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరించేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

## అల్లు అర్జున్ 'ఐకాన్' లేనట్లే : దిల్ రాజు




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులను చాలా కాలంగా ఊరిస్తూ వస్తున్న చిత్రం 'ఐకాన్. పుష్ప సినిమాకు ముందు ఈ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్ట్ అల్లు అర్జున్‌తో రద్దయినట్లు నిర్మాత దిల్ రాజు ప్రకటించాడు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌తో వేరే హీరోతో ముందుకు వెళ్తుందని ఆయన వెల్లడించారు. 'వకీల్ సాబ్' దర్శకుడు వేణు శ్రీరామ్ అల్లు అర్జున్ కోసం 'ఐకాన్' కథను సిద్ధం చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి అధికారికంగా ఒక పోస్టర్‌ను కూడా వదిలారు. ఔ అయితే, 'పుష్ప' సినిమాతో అల్లు అర్జున్ బిజీ కావడంతో, ఈ ప్రాజెక్టు ఆలస్యమవుతూ వచ్చింది. ఈ మధ్యలో వేణు శ్రీరామ్ నానితో 'తమ్ముడు' అనే మరో కథను అల్లు అర్జున్‌కి వచ్చిన క్రేజ్ కారణంగా ఐకాన్ చిత్రం అల్లు అర్జున్ సెట్ కాదని మేకర్స్ ఆలోచించినట్లు సమాచారం. ఇదే విషయంపై దిల్ రాజు మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా 'ఐకాన్' సినిమా చేసే అవకాశం లేదు. అందుకే ఈ మూవీ కోసం వేరే హీరోని తీసుకునే ఆలోచనలో ఉన్నాం. 'తమ్ముడు' విడుదలైన తర్వాత వేణు శ్రీరామ్ 'ఐకాన్' స్క్రిప్ట్‌ను ముందుకు తీసుకెళ్తారు. ఇది యూనివర్సల్ స్క్రిప్ట్. హ్యూమన్ ఎమోషన్స్‌తో కూడిన ఒక యాక్షన్ ఫిలిం ఇది" అని వెల్లడించారు.

## రావణుడు బ్రాహ్మణుడు కాదా.. చివరకు ఏం చేశాడు




ఈమధ్యకాలంలో సినిమాను సినిమాగా ఎవరు చూడలేకపోతున్నారు. ముఖ్యంగా కులం, మతం అని ఎక్కడ వినిపించినా మనోభావాలు దెబ్బతిన్నాయని సోషల్ మీడియాలో చర్చలు పెడుతున్నారు. తాజాగా 8 వసంతాలు సినిమాలోని ఒక సీన్ కాంట్రవర్సీకి గురైంది. అనంతిక సనీల్ కుమార్‌ప్రధాన పాత్రలో ఫణీంద్ర నర్సేట్టిదర్శకత్వంలో తెరకెక్కిన 8 వసంతాలు సినిమా జూన్ 20 న రిలీజ్ అయ్యి మంచి టాక్‌నే అందుకున్నా కలక్షన్స్ ను మాత్రం అందుకోలేకపోయింది. కానీ, సినిమా తీసిన విధానం, విజువల్స్ పరంగా మంచి పాజిటివ్ టాక్ ను అందుకుంది. ఇక దీంతో మేకర్స్ 8 వసంతాలు సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఈ సక్సెస్ మీట్ లో ఒక జర్నలిస్ట్ సినిమా అంతా బావుంది కానీ, ఒక సీన్ లో తనకు అభ్యంతరం ఉందని చెప్పుకొచ్చాడు. 'సినిమాలో హీరో కులం చెప్పలేదు. హీరోయిన్ కులం చెప్పలేదు. ఈ పాత్రకు కులం చెప్పలేదు. కానీ, అత్యాచారం చేసే విలన్ క్యారెక్టర్ ను చూపించాల్సి వస్తే మీకు బ్రాహ్మిణ్ కావాల్సి వచ్చిందా.. ? కాశీ లాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఫైట్ సీక్వెన్స్, అత్యాచారం సీక్వెన్స్ చేయడానికి ఒక కబేళా కావాల్సి వచ్చిందా.. ? అక్కడ ఇద్దరు వేరు వేరు మత స్తులు అత్యాచారం చేసేలా తీయాల్సివచ్చిందా.. ? ఇదెక్కడి మైండ్ సెట్. హీరోను వేరే కులం అని చెప్పలేకపోయారా అంటూ ఫైర్ అయ్యాడు. ఇక జర్నలిస్ట్ వ్యాఖ్యలపై డైరెక్ట ఫణీంద్ర నర్సేట్టి కాలేకపోవడంతో సోషల్ మీడియా ద్వారా ఆ ప్రశ్నలకు సమాధానం ఇచ్చాడు. బ్రాహ్మణ సమాజానికి నా ప్రగాఢ గౌరవం, ఎందుకంటే వారు సాధారణంగా సనాతన ధర్మానికి, ముఖ్యంగా వేద సాహిత్యానికి అనాదిగా చేస్తున్న కృషికి ధన్యవాదాలు. వారి సమాజాన్ని కూడా పట్టించుకోలేదు. నేను పాత్రలను తదనుగుణంగా ఎంచుకున్నాను. మీరు ఇప్పటికీ సమాజాన్ని మధ్యలోకి తీసుకువస్తే, రావణుడు ఎవరు అని నేను అడగాలనుకుంటున్నాను? బ్రాహ్మణ తండ్రి కుమారుడు. అతను స్వయంగా శివుని గొప్ప భక్తుడు, నుదిటిపై విభూతి మరియు మెడలో రుద్రాక్షలు ధరించేవాడు. మరి అతనిలో ఏమి మారింది? పండితుడైనప్పటికీ, ఉన్నత సమాజం నుండి వచ్చినప్పటికీ, వేదాలు మరియు గ్రంథాలలో గౌరవించబడినప్పటికీ, అతను ఏమి చేసాడు? మరొక వ్యక్తి భార్యను దొంగిలించాడు. అదే నేను చెప్పాను. నేరం చేసే వ్యక్తి తన మతం లేదా కులం నుండి కాదు, తన స్వభావం అది మానవ స్వభావం. నేను అదే చూపించడానికి ప్రయత్నించాను. యద్ భావం తద్ భవతి. మీరు ఏమి చూడాలనుకుంటున్నారో అదే మీకు కనిపిస్తుంది. కాబట్టి మీ దృష్టి కోణాన్ని మార్చుకోండి. అనవసరమైన విషయాలను ఇందులో కలపకండి. స్టేజీపై యాంకర్ అతన్ని పంతులు అని సంబోధించి ఉండకూడదని నేను అంగీకరిస్తున్నాను. కానీ ఒక వృద్ధుడిగా కూడా మీరు దానిని సరిది వేయవచ్చు. నేను కానీ, నా బృందం కానీ దాన్ని ఉద్దేశించి చేసింది కాదు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794